Construction
Design
Development
N.ARIF ALI
CHAIRMAN
RELIABLE INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
RELIABLE
INDIA CONSTRUCTIONS AND EARTH MOVERS
A tradition of superior quality
Home IS THE STARTING PLACE OF LOVE, HOPE & DREAMS
# Water Tank Road, Near Lic Office Kadiri - 515591, Sathyasai District, AP. Cell : 98854 04140, 80740 10854, 85004 25111
My new home is the home of my happiest dreams

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

శుక్రవారం, 02 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 55 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# చారిత్రక తీర్పు

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం ఆమోదం



**ఉపకులాల వర్గీకరణను సమర్థించిన ధర్మాసనం**

**రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని వెల్లడి**

**ఏడుగురు సభ్యుల సిజెఐ ధర్మాసనం సంచలన తీర్పు**

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకే అధికారం ఉందని, వారికే అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తన తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టులో 3 రోజుల పాటు విచారణ జరిగింది. వర్గీకరణ సమర్థనీయమేనని నాడు కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. సుదీర్ఘ వాదనల తర్వాత ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు.. తాజాగా నిర్ణయాన్ని వెల్లడించింది.. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించింది.. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన ఉప కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. వర్గీకరణతో సమానత్వానికి భంగం వాటిల్లదని.. జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. వర్గీకరణతో ఆర్టికల్ 14లోని సమానత్వ మిగతా 2లో..

## ఎస్సీవర్గీకరణను స్వాగతిస్తున్నాం

సుప్రీం తీర్పుతో సామాజిక న్యాయం గెలిచింది

టిడిపి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది

రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

సాగునీటి సమస్యలు లేకుండా సంపద సృష్టిస్తా

శ్రీశైలం పర్యటనలో ఏపి సిఎం చంద్రబాబు వెల్లడి

స్వామి అమ్మవార్లను దర్శించుకున్న చంద్రబాబు

కృష్ణమ్మకు జలహారతి పట్టిన సిఎం

నంద్యాల,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సమర్థించింది. సామాజిక న్యాయం టీడీపీ సిద్ధాంతం. 2024 ఎన్నికల్లో టికెట్ల విషయంలో సామాజిక న్యాయం పాటించాం. ఈ ప్రభుత్వం అందరిది. అందరికీ న్యాయం జరగాలి. జీరో పావర్టీ కింద ఉన్నపేదలను పైకి తీసుకు రావడమే నా లక్ష్యం. రూ.33 వేల కోట్లు ఖర్చు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. దోచుకోవడం, దాచుకోవడం, విధ్వంసం చేయడం వైసీపీ నైజం. రెండు నెలల్లో ఏమి చేశారని వైసీపీ అంటోంది. నేనేమి చేశానో ప్రజలకు తెలుసు. సిద్దేశ్వరం దగ్గర కృష్ణానదిపై బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మిగతా 2లో..

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం

## ఇష్టానుసారంగా ప్రజల ఆస్తుల దోపిడీ

## సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు





ప్రజావేదిక పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు

విజయవంతంగా పేదలకు పెన్షన్ల పంపిణీ

గుండుమలలో చంద్రబాబుకు ఘనస్వాగతం

పెన్షన్లను పంపిణీ చేసిన బాబు

ఊరంత కలియతిరిగి ఆప్యాయంగా పలకరింపు

రెండోనెలలోనూ సమర్ధంగా పంపిణీ పూర్తి

హర్షం వ్యక్తం చేసిన పవన్, లోకేశ్



సత్యసాయి,ఆగస్ట్1(సూర్య వాస్తవం): వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో నిర్వహించిన ప్రజావేదికలో పింఛను లబ్ధిదారులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వారే వైకాపా పాలనలో ఇష్టానుసారం దోపిడీ చేశారని విమర్శించారు. సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి వాటిపై కూడా ఫొటోలు వేయించుకున్నారని విమర్శించారు.ఐదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టలేదు కానీ, రుషికొండలో ప్యాలెస్ కట్టారు. మేం పాలకులం కాదు.. సేవకులమని గుర్తించాలి. వాస్తవాలు తెలియాలని 7 శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజల ఆదాయం పెంచే కార్యక్రమాలు చేపడుతున్నాం. రాళ్ల సీమను రతనాల సీమగా చేసే బాధ్యత మాది. పట్టు పరిశ్రమతో మంచి ఆదాయం.. ఉపాధి కల్పన. తెదేపా హయాంలో సాగునీటికి రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. కరవు జిల్లాలో కియా మోటార్స్ తీసుకొచ్చాం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు ఉండదు. అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. పంటలకు గిట్టుబాటు ధరకు చర్యలు తీసుకుంటాం. మిగతా 3లో..

## తవ్వినకొద్దీ బయటపడుతున్న మృతదేహాలు

**వయనాడ్ స్మశానవాటికలో దుర్భర పరిస్థితులు**

**శవపరీక్షలు చేయలేక పారిపోదామనుకున్నా**

**ఓ వైద్యురాలు భావోద్వేగం**

**291కి చేరిన మృతుల సంఖ్య**

**మరో 200 మంది గల్లంతయినట్లు వెల్లడి**

**వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక**

**ఇది ముమ్మాటికీ జాతీయ విపత్తు అన్న రాహుల్**

వయనాడ్,ఆగస్ట్1(సూర్య వాస్తవం): వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాలను తీస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటికే 200లకు పైగా దేహాలను బయటకు తీసినట్లు సమాచారం. అయితే, దారుణ స్థితిలో ఉన్న వాటిని చూసి వైద్యులు కూడా వణికిపోతున్నట్లు తెలుస్తోంది. అక్కడి హృదయవిదారక పరిస్థితులతో కలత చెందుతున్నట్లు శవపరీక్షలు చేస్తోన్న వైద్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మిగతా 2లో..




## 5,6 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో కలక్టర్ల సమావేశం

### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా వెల్లడి

సూర్యవాస్తవం, అమరావతి ప్రతినిధి:- ఈనెల 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయం 5వ భవనంలో కలక్టర్ల సమావేశాన్ని నిర్వ హించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా వెల్లండించారు. ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ జి.జయల క్ష్మితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా సిసోడియా మాట్లా డుతూ ఈనెల 5,6 తేదీల్లో జిల్లా కలక్టర్ల సమావేశాన్ని నిర్వ హించడం జరుగు తుందని మొదటి రోజు కలక్టర్లతోను,రెండవ రోజు కలక్టర్లు,ఎస్పిలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వ హించనున్నట్టు మిగతా 2లో..

## గురి తప్పలేదు..

### షూటింగ్‌లో కాంస్యాన్ని ముద్దాడిన స్వప్నిల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం



**పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు మూడో పతకం లభించింది. గురువారం (ఆగస్టు 01) జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3వ రౌండ్‌లో స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు . 8 మందితో జరిగిన ఫైనల్ రౌండ్‌లో భారత షూటర్ మొత్తం 451.4 పాయింట్లు సాధించి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తద్వారా ఈ ఒలింపిక్స్ లో భారత్‌కు మూడో కాంస్య పతకాన్ని సాధించిపెట్టాడు. చైనాకు చెందిన లియు యుకున్ 463.6 పాయింట్లతో బంగారు పతకాన్ని గెలుచుకోగా, ఉక్రెయిన్‌కు చెందిన సెర్హి కులిష్ 461.3 పాయింట్లతో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు.** 8లో

## మదనపల్లె ఘటనలో మరో ఎనిమిది కేసులు

### ప్రజల్లో ఎవరిని చేర్చారన్న ఉత్కంఠ

మదనపల్లె,ఆగస్ట్1(సూర్య వాస్తవం): తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్ల దహనం కేసుకు అనుసంధానంగా మరో ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఎనిమిది కేసులు ఏమిటి..? ఎవరి మీద నమోదు చేశారు..? అన్న ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. గతనెల 21వ తేదీ రాత్రి మదనపల్లె మిగతా 2లో..



## శ్రీశైలం ప్రాజెక్టులోకి వరదప్రవాహం

### పదిగేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద భారీగా పెరుగుతున్నది. గంట గంటకు వరద ఉధృతి మరింత పెరుగుతూ వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టు పది గేట్లను 15 అడుగుల వరకు ఎత్తి 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు మిగతా 2లో..




గెలిచిన వారు.. ఓడిపోయిన వారిపై

## పగసాధిస్తారా?

### రెడ్‌బుక్ పేరుతో వేధింపులు తగవు

ప్రజలకు ఆశపెట్టి.. అధికారంలోకి వచ్చారు

మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి



తిరుపతి,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని... గెలిచినప్పుడు ఓడిపోయిన వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు. 40 సంవత్సరాలు గా తాను రాజకీయాల్లో ఉన్నానని.. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఎంతటి పరాజాయాన్ని చవిచూసిందో అందరికీ తెలిసిందే. వైసీపీకి కేవలం 11 సీట్లను మాత్రమే కట్టబెట్టారు ప్రజలు. కూటమి భారీ విజయం సాధించడం.. ఆపై చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడం అంతా జరిగిపోయింది. అయితే ఎన్నికల్లో ఓటమి పాలైన అప్పటి మంత్రులు ఏమయ్యారో అనే టాక్ నడుస్తోంది. పరాజయం తర్వాత మిగతా 3లో..

## రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మెండ లక్ష్మీనారాయణ

### ఏపిలో తొలిసారి బీసీకి హైకోర్టు పీపీ పదవి

సూర్యవాస్తవం, అమరావతి ప్రతినిధి:- రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన న్యాయవాది రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ)గా నియమితులయ్యారు. న్యాయవాది మెండ లక్ష్మీనారాయణను పీపీగా నియమిస్తూ న్యాయశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సునీత బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హైకోర్టులో ప్రాసిక్యూషన్లు, క్రిమినల్ కేసుల అప్పీళ్ల విచారణ, తదితర కేసుల్లో పీపీ హోదాలో లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి మిగతా 2లో..

## పింఛన్ల పంపిణీ విజయవంతం హర్షణీయం..

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

సూర్యవాస్తవం, విజయవాడ,ప్రతినిధి:- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయ వంతం కావడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు ఇంటి వద్దనే రెండో విడతలో పింఛన్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని ఈ రోజు ఉదయం నుంచీ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైంద పేరొన్నారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకు వచ్చిన ప్రజా సీఎం కు మనస్ఫూర్తిగా తన వంతు అభినందనలు తెలియచేస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. గత మిగతా 2లో..

## 5,6 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో కలక్టర్ల సమావేశం

**మొదటిపేజీ తరువాయి..**

తెలిపారు. 5వతేదీ ఉదయం 10గం.ల నుండి 11 గం.ల వరకూ కలక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ(%×ఋబస్త్రబతీఋశ్రీ%) కార్యక్రమం ఉంటుందని తెలి పారు. రెండు రోజుల్లోను ఉదయం 10గం.ల నుండి సా.6గం.ల వరకూ కలక్టర్ల సమావేశం ఉంటుందని స్పెషల్ సిఎస్ సిసో డియా పేర్కొన్నారు. జిల్లా కలక్టర్ల సమావేశానికి సంబం ధించి చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు స్పెషల్ సిఎస్ ఆర్పి సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశానికి హాజరయ్యే కలక్టర్లు,ఎస్పిలకు తగిన రవాణా,వసతి వంటి ఏర్పాట్లు చూడాలని ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజనను ఆదేశించారు. అలాగే కలక్టర్ల సమావేశం నిర్వహణకు అవసర మైన వివిధ సహాయ సిబ్బందిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు. అదే విధంగా భద్రత,అగ్నిమాపక సంబంధిత భద్రతా చర్యలను గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,సచివాలయ ఎస్పిఎఫ్ అధికారులు చూడాలని చెప్పారు. కలక్టర్ల సమావేశానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు,ఉప ముఖ్య మంత్రి, మంత్రి వర్యులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, శాఖాధిపతులకు ఆహ్వానాలు పంపే ఏర్పాట్లను సాధారణ పరిపాలన శాఖ చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా చెప్పారు. అదే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఆడియో వీడియో సిస్టమ్,మీడియా కవరేజ్,మినిట్స్ రికార్డు వంటి అంశాలకు సంబంధించి ఐటి అండ్ సి,ప్రణాళిక,ఐ అండ్ పిఆర్,సిఆర్డిఏ విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సిసోడియా ఆదే శించారు. ఈసన్నాహక సమా వేశంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,అదనపు సిసిఎల్ఏ ఎన్.ప్రభాకర్ రెడ్డి,గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి,ఎన్టిఆర్ జిల్లా కలక్టర్ సృజన,ప్రణాళికా శాఖ డైరెక్టర్ ఆర్.రాంబాబు, సిఆర్డిఏ అదనపు కార్యదర్శి శివరామ కృష్ణ,జిఏడి డిప్యూటీ సెక్రటరీ రామసుబ్బయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ బాత్‌రూమ్‌లో ప్రసవించిన ఇంటర్ విద్యార్థిని

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

సూర్యవాస్తవం, ప్రకాశం జిల్లా ప్రతినిధి.: ప్రకాశం జిల్లా, మోటు మాల కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో దారుణం జరిగింది. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని బాత్రూమ్‌లో ప్రసవించింది.అయితే పసికందు ప్రాణాలు కోల్పోయింది. వైద్య పరీక్షల కోసం బాలికను ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినిని లైంగికంగా లొంగదీసుకున్న వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. విద్యార్థిని రెండు నెలల నుంచి మోటుమాల వద్ద ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతుందని అధికారులు తెలిపారు. విద్యాలయంలో చేరినప్పటికే బాలిక గర్భం దాల్చినట్లు పోలీసులు అను మానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది.

## శ్రీకోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ


సూర్యవాస్తవం- తిరుపతి,ప్రతినిధి:- తిరుపతి శ్రీ కోదండరామ స్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కుంభారాధన, ఉక్తహోమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులు, కౌతుకమూర్తులు, స్నపనమూర్తులకు బలిమూర్తులకు పవిత్రాలు సమర్పించారు. అదే విధంగా విష్వక్సేన, ద్వారపాలకులు , భాష్యకార్లు, గరుడాళ్వార్, యాగశాలలోని హోమగుండాలు, బలిపీఠం ధ్వజస్తంభం, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామివారికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం శ్రీ సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్య క్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ పార్థసారథి, సూపరింటెండెంట్ శ్రీ సోమ శేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలపతి, శ్రీ సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టులోకి వరదప్రవాహం

**మొదటిపేజీ తరువాయి..**

దిగువకు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. జూరాలా, సుంకేశుల జలాశయాల నుంచి డ్యామ్‌కు ఇన్ఎ÷-లో కొనసాగుతున్నది. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్ఎ÷-లో ఉండగా.. అవుట్ ఎ÷-లో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు



కాగా.. ప్రస్తుత నీటిమట్టం 884.40 అడుగులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.807 టీఎంసీలు.. ప్రస్తుతం జలాశయంలో 212.4385 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్టులోని జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. మరో వైపు ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో శ్రీశైలం పరిసరాలన్నీ పర్యాటకులతో కిక్కిరిసిపోతున్నాయి. డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఘాట్ రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి.

# చారిత్రక తీర్పు

**మొదటిపేజీ తరువాయి..**

హక్కుకు భంగం వాటిల్లదు.. వర్గీకరణ అనేది ఆర్టికల్ 341/2కి ఉల్లంఘన కాదు .. ఆర్టికల్ 15, 16లో వర్గీకరణ వ్యతిరేకించే అంశాలూ లేవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో క్రిమిలేయర్‌ను గుర్తించడానికి రాష్ట్రాలు.. ఒక నిర్దిష్టమైన విధానాలు తీసుకురావాలని.. జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. కాగా..వర్గీకరణపై 2 దశాబ్దాల క్రితం ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కకుపెట్టింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు పైకి రాలేక పోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వుల్లో హైకోర్టు ప్రస్తావించింది. దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ,ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ విజయం కోసమే 30 ఏండ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉద్యమాలను దెబ్బతీసే కుట్రలు ఎన్నో జరిగాయని విమర్శించారు. అయినా సహనం కోల్పోకుండా పట్టుదలతో పోరాటం చేసి విజయం సాధించామని తెలిపారు. 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడిలో వర్గీకరణ ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు పోరాడామని అన్నారు. న్యాయం కోసం ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచిన వారందరికీ ఈ విజయం అంకితం ఇస్తున్నామన్నారు. ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు కూడా సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని చెప్పారు. వర్గీకరణ కోసం ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని చెప్పారు. అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తుచేశారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. కోటాలో సబ్‌కోటాపై సుదీర్ఘకాలంగా కోర్టులో కేసులు ఉన్నాయి.. ఈ క్రమంలో ఉపవర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ సుప్రీంను ఆశ్రయించింది.. పంజాబ్ ప్రభుత్వం సైతం వర్గీకరణపై సుప్రీంలో కేసు వేసింది.. ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంలో 3 రోజులు సుదీర్ఘ వాదనలు సైతం జరిగాయి. ఇదిలాఉంటే.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ సైతం వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీం కోర్టులో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నాడు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

## ఎస్సీవర్గీకరణను స్వాగతిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి..**

సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు-మన సంపద' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. మీ అందరివాడిగా ఉంటా అని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం విమర్శించారు. ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని చెప్పారు. సంపద సృష్టితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం నాడు శ్రీశైలంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం ప్రసంగించారు. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే తెలుగు గంగ నుంచి చెన్నైకి నీళ్లు తీసుకెళ్లాలని దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చాను. కానీ ఖజానా ఖాళీ అయింది. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి. వరద నీరు సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులకు తరలించేలా ప్రణాళికలు రూపొందించి రాయలసీమను రత్నాల సీమ చేస్తా.. ఇది సాధ్యం అవుతుందని అనినారు. వైసీపీ పాలనలో రాయలసీమ రాళ్ల సీమగా మారింది. నీరు ఉంటే సంపద సృష్టిస్తాం. సంపద ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దీని వల్ల పేదరికం పోతుంది. యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు.

శ్రీశైలం మండలం యువత అమెరికాలో ఉద్యోగం పొందేలా స్కిల్స్ నేర్పిస్తామని అన్నారు. అంతకు ముందు శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు జలహారతి ఇచ్చారు. 'ప్రాణికోటి జీవనాధారమైన జలాలను ఇచ్చే నదులని దేవతలుగా భావించి పూజించే సంస్కృతి మనది. నిండుకుండలా ఉన్న శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణమ్మకు జలహారతిని ఇవ్వడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చింది. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు రైతుల కళ్లలో ఆనందం నింపుతున్నాయి. ఇది రాష్ట్రానికి శుభసూచకం' అంటూ చంద్రబాబు స్పందించారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారు సంఘాలతో చంద్రబాబు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు గురువారం శ్రీశైలంలో పర్యటించారు. శ్రీశైల మహాక్షేత్ర పర్యటనలో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున భ్రమరాంబ అమ్మవార్లను సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. శ్రీశైలాన్ని దివ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం సున్నిపెంటలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించిన ఆయన.. ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని తెలిపారు. జులైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం, జల హారతి ఇవ్వడం సంతోషమని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సిఎం వెంట మంత్రి ఫరూక్ తదితరులు ఉన్నారు.

## తవ్వినకొద్దీ బయటపడుతున్న మృతదేహాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఈ క్రమంలో ఛిద్రమైన మృతదేహాలకు పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నట్లు ఓ ప్రభుత్వ వైద్యురాలు చెప్పడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. ఎన్నో ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉన్నా. ఎన్నో మృతదేహాలకు పోస్టుమార్టం చేశా. ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఓ శరీరం చూస్తే మొత్తం ఛిద్రమయ్యింది. రెండోదాన్ని చూడలేకపోయా. అది కూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వరుసగా వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తించలేనంతగా ఉండటం కలచివేసింది. ఇక పోస్టుమార్టం చేయలేనని అనుకున్నా. ఆ ప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోదా మనుకున్నా. కానీ, ప్రత్యామ్నాయం లేదు. అలా మొత్తంగా 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించా అని వయనాడ్ ఘటన ప్రదేశంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ వైద్యురాలు భావోద్వేగంతో వివరించారు. ఒక బృందం అక్కడ ఉండగా.. ఇతర ప్రాంతాల నుంచి ఫోరెన్సిక్, వైద్య బృందాలు చేరుకున్నాయి. రాత్రి 11.30 గంటల వరకు విధులు కొనసాగించాం. మొత్తం ఆ ఒక్కరోజు 93 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు సదరు వైద్యురాలు వెల్లడించారు. అయితే, దారుణ స్థితిలో ఉన్న మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడమనేది అనుభవమున్న వైద్యులకూ ఇబ్బందిగా మారిందన్నారు. మానసిక ఒత్తిడిలోనూ విశ్రాంతి లేకుండా వైద్యసిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. మరోవైపు ప్రాణాలతో బయటపడిన బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ పేర్కొన్నారు. :కేరళలోని వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి చేరింది. మరో 200 మంది అచూకీ గల్లంతైనట్లు అధికారులు తాజాగా అంచనా వేశారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కొండచరియలు విరిగిపడటంతో.. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లు లేకుండాపోయిన సంగతి తెలిసిందే. వందలాది గృహాలు నేలమట్టమయ్యాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్నకొద్దీ శవాలు బయటపడుతున్నాయని సహాయక బృందాలు చెబుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల వాలు 20 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్లే ప్రమాదతీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. విరిగిపడిన కొండచరియల



శిథిలాలు నదిలో 8కి.మీ మేర కొట్టుకెళ్లినట్లు తెలిపారు. కేరళలో సంభవించిన ప్రకృతి విపత్తు వందలాది మందిని బలి తీసుకొంది. ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. బాధితులను పరామర్శించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకలు వయనాడ్ ను సందర్శించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పర్యటించారు. ఆయనతో పాటు ప్రియాంక గాంధీ వెళ్లారు. అక్కడ నెలకొన్న పరిస్థితి చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులతో కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత భయంకరమైన విషాద ఘటన వయనాడ్‌లో చోటు చేసుకొంది. ప్రజలు తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో వారిని ఏ విధంగా ఓదార్చాలో తెలియడం లేదు. నా తండ్రి చనిపోయినప్పుడు ఎలా బాధపడ్డానో.. ఈరోజు అలాగే అనిపిస్తోంది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. నా దృష్టిలో ఇది జాతీయ విపత్తు. ఈ ఘటనలో భారీ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. కేరళకు జరిగిన నష్టం దేశానికి తీరని విషాదం. ఇది రాజకీయాలకు సమయం కాదు.. బాధితులందరికీ అవసరమైన సాయం అందించడానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రభుత్వం నుంచి బాధితులకు రావాల్సిన సాయం అందేవరకు కాంగ్రెస్ పోరాడుతుంది. ఇలాంటి విపత్తులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. దీనిపై సమగ్ర కార్యచరణ ప్రణాళిక అవసరం' అని రాహుల్ పేర్కొన్నారు. కాగా.. వయనాడ్‌లో ప్రకృతి సృష్టించిన విలయంలో మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు మృతుల సంఖ్య 290కి పైగా చేరుకుంది. గత మూడు రోజులుగా ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## జగన్ ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం

### మండిపడ్డ మంత్రి నిమ్మల రామానాయుడు

నంద్యాల,ఆగస్ట్1(సూర్య వాస్తవం): జగన్ ప్రభుత్వంలో సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం అయిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్‌లో అత్యధిక శాతం నిదులు కేటాయించిందని తెలిపారు. సిఎం చంద్రబాబుతో కలిసి ఆయన శ్రీశైలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు అత్యంత కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం ప్రాజెక్టు అని వివరించారు. శ్రీశైలం డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని గతంలో డ్యామ్ సేఫ్టీ కమిటీ నిపుణులు పాండ్యా అప్పటి ప్రభుత్వానికి తెలిపారని గుర్తుచేశారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ అధ్యాయనానికి బడ్జెట్ కేటాయించాలని నిపుణులు కోరారని చెప్పారు. అయితే జగన్ ప్రభుత్వం రూ. 16 కోట్లు కేటాయించలేకపోయిందని మండిపడ్డారు. శ్రీశైలం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడమంటే రాయలసీమను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. సోమశిల ప్రాజెక్టు యాప్రాన్ కూడా దెబ్బతిందని ఇంజనీర్లకు చెప్పామన్నారు. యాప్రన్ పనులు చేయకపోతే సోమశిల ప్రాజెక్టు భద్రతకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ వల్ల నష్టం జరగకుండా భద్రతకు చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. చందరబాబు సిఎం కావడంతో ఏపీకి మంచి రోజులొచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలు మంచిగా ఉండాలని భ్రమరాంబ మల్లికార్జున స్వామిని కోరుకున్నానని చెప్పారు. రాయలసీమను సస్యశ్యామలం చేయడం ఎన్టీఆర్ కల అని సీఎం చంద్రబాబు దానిని సాకారం చేస్తారని అన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేశాను. కానీ మాజీ సీఎం జగన్ కేవలం రూ. 2వేల 11 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. జగన్ పాలనలో జనం భయంతో బతికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనం స్వేచ్ఛగా ఉన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండుతాయి. వరద నీరు సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులకు తరలించేలా ప్రణాళికలు రూపొందించి రాయలసీమను రత్నాల సీమ చేస్తా.. మన్నారు.

## రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మెండ లక్ష్మీనారాయణ

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి చూసినా బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ఈ పదవిలో నియమించడం ఇదే తొలిసారి. గతంలోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అత్యున్నతస్థాయి పోస్టుల భర్తీలో ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన తెదేపా ప్రభుత్వం.. ఈసారీ అదే



సంప్రదాయాన్ని కొనసాగించింది. పోలినాటి వెలమ(బీసీ) సామాజికవర్గానికి చెందిన లక్ష్మీనారాయణను కీలకమైన పోస్టులో నియమించడమే అందుకు నిదర్శనం.

వ్యవసాయం కుటుంబం నుంచి లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం చిన్నతుంగం పంచాయతీ పరిధిలోని కృష్ణచంద్రాపురం. తల్లిదండ్రులు తవిటమ్మ, కృష్ణమ్మ. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన లక్ష్మీనారాయణ టెక్కలిలో డిగ్రీ, విజయనగరం లో బీఈడీ, ఆంధ్ర వర్సిటీలో ఎల్ఎల్‌బీ, నాగార్జున వర్సిటీలో ఎమ్మెస్సీ, ఉస్మానియాలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2009లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2014-19 మధ్య ప్రత్యేక సహాయ పీపీగా పనిచేశారు.

**మరో 14 మంది ఏజీపీల నియామకం**

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు తాజాగా మరో 14 మంది న్యాయవాదులను సహాయ ప్రభుత్వ న్యాయవాదులు(ఏజీపీ)గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జులై 3న 14 మందిని నియమించిన విషయం తెలిసిందే. మొత్తం 28 ఏజీపీలలో 17 (61%)మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు కావడం విశేషం. ఏజీపీలుగా తాజాగా నియమితులైన వారిలో మొర్తా శ్రీనుబాబు, సీహెచ్.శాంసన్, సంధ్యదీప్తి, మేకల అనూష, షహీన ఖాతూన్, ఆర్.సూర్యనారాయణ, కొరిబిల్లి సందీప్, తుంగల రఘుప్రసాద్, ఆర్ఎస్ మణిధర్ పింగళి, జె.కృష్ణ ప్రణీత్, అరువ రఘురాం, శ్రీనివాస్ పాతూరి, అప్పసాని వినీత్, కాటా సాంబశివరావు ఉన్నారు. ఏజీపీలకు నెలకు రూ.44 వేల గౌరవ వేతనం చెల్లిస్తారు. వీరు ఏజీ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తారు. బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుంచి మూడేళ్ల పోస్టులో కొనసాగుతారు.

## పింఛన్ల పంపిణీ విజయవంతం హర్షణీయం..

**మొదటిపేజీ తరువాయి..**

పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అత లాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు..

## మదనపల్లె ఘటనలో మరో ఎనిమిది కేసులు

**మొదటిపేజీ తరువాయి..**

సబ్‌కలెక్టరేట్‌లో ఫైళ్ల దహనం సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం విదితమే. దీనిపై సీఐడీ సహకారంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. ఇదే సమీక్షలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ.. బాధితులు అంత మంది ఉంటారని, సాక్ష్యాధారాలతో తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తారనే విషయాన్ని అస్సలు ఊహించలేదని.. తాను ఇచ్చిన ఒకే ఒక్క సందేశానికి అనూహ్య స్పందన వచ్చిందని చంద్రబాబుకు నిశితంగా వివరించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఈ మొత్తం ఘటనలో గత ప్రభుత్వంలో వ్యవహరించిన కొందరు పెద్దలు ప్రమేయానికి సంబంధించిన అంశాలన్నీ ముడిపడి ఉన్నాయని ఇప్పుడిప్పుడే తేలుతోంది. అందుకే ఇక ఈ కేసును సీఐడీకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తానికి చూస్తే.. ఈ కేసు అతి త్వరలోనే తేలిపోనుందని మాత్రం చెప్పుకోవచ్చు. ఇదిలా ఉంటే.. ఈ కేసుకు అనుసంధానంగా మరో ఎనిమిది కేసులు నమోదు చేసినట్లు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఇటీవలే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ ఎనిమిది కేసులు ఏమిటి..? ఎవరి మీద నమోదు చేశారు..? అన్న ప్రశ్నలు మదనపల్లె ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈనెల 21వ తేదీ రాత్రి మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో ÷ళ్లై దహనం సంఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ స్వయంగా వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం విదితమే. దీనిపై సీఐడీ సహకారంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో డీఐజీ ప్రవీణ్ మదనపల్లెలో ఇచ్చిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంట్లో ఉండకూడని పత్రాలు దొరికినట్లు, ఆయనపై కేసు నమోదు చేశామని చెప్పారు. దీంతో పాటు 52 మందిని విచారించగా, అందులో 15 మంది అనుమానితులను విచారించి సోదాలు చేశామన్నారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం

# సంపాదకీయం

## ఎస్సీ వర్గీకరణ పోరాటానికి విజయం !

స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా..అణగారిన వర్గాలకు న్యాయం జరగడం లేదు. రిజర్వేషన్ల ఫలాలు కొందరికే దక్కుతున్నాయి. కొందరే వీటి ద్వారా లబ్ది పొందుతున్నారు. వారే ఎస్సీ,ఎస్టీ నేతలుగా చలామణి అవుతున్నారు. ఆర్థికంగా బలపడిన వారు సైతం ఇంకా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్నారు.

ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటాలు సాగిస్తున్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటం జరిగినా.. న్యాయం జరగలేదు. ఈ ఉద్యమంలో ఎందరో అసువులు బాసారు. ఎట్టకేలకు సుప్రీం ధర్మాసనం ఈ సమస్యకు న్యాయమైన తీర్పు ఇచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా రాష్ట్రాలు ఉపకులాలకు అనుగుణంగా రిజర్వేషన్ల ప్రక్రియను అంటే..వర్గీకరణను నిర్వహించుకునే అవకాశం, స్వేచ్ఛను ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టీకరించింది. సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. గురువారం నాడు వర్గీకరణపై సుదీర్ఘ విచారణ జరిపిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమర్థనీయమని స్పష్టం చేసింది. కాగా.. ఈ వర్గీకరణను మెజారిటీ సభ్యులు సమర్థించగా.. జస్టిస్ బేలా త్రివేది మాత్రం వ్యతిరేకించారు. అయితే ఈ తీర్పుతో ప్రభుత్వాలు మేల్కొనాలి. ఇంతకాలం అన్ని వర్గాలకు న్యాయం జరగడం లేదని తీర్పుతో గుర్తించాలి. నిజానికి దేశంలో రిజర్వేషన్లు కొన్ని కుటుంబాలకే పరిమితం అయ్యాయి. ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రధానంగా చర్చించాలి. ఓ రకంగా చెప్పాలంటే.. స్వాతంత్య్రానంతరం బడుగు, బలహీనవర్గాలను, నిమ్నజాతులను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో తీసుకుని వచ్చిన రిజర్వేషన్లు పాక్షిక విజయం మాత్రమే సాధించాయి. దళితులు ఆదివాసీలు ఇంకా సమాజంలో దూరంగానే ఉండే పరిస్థితులు ఉన్నాయి. వారిని సమాజంలో భాగం చేసే కార్యక్రమాల అమల్లో ప్రభుత్వాలకు చిత్తశుద్ది లేకపోవడమే దీనికి కారణం. రిజర్వేషన్లు లక్ష్యం నెరవేరి లేదనడానికి ఆర్థికంగా వెనకబడిన అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం రావడమే. దేశంలో ప్రతి ఒక్కరూ సగర్వంగా జీవించగలిగేలా దేశాన్ని ముందుకు తీసుకుని పోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతూ వచ్చాయి. రిజర్వేషన్లు పొందుతున్న కుటుంబాలు అదేపనిగా లబ్దిపొందుతున్నాయి. రిజర్వేషన్లు అందని వారు అలాగే వెనకబాటులో ఉన్నారు. నిజానికి చట్టసభలలో తీసుకుంటే రిజర్వేషన్లు పొందుతున్న కుటుంబాలే జీవితాంతం వాటి ద్వారా లబ్దిపొందుతున్నారు. వారే సర్పంచ్ నుంచి ఎంపిల వరకు ఎన్నికవుతున్నారు. కొన్ని కుటుంబాల వారికే రిజర్వేషన్ పదవులు దక్కుతున్నాయి. దీనిపై ఎక్కడా చర్చ జరగడం లేదు. దీనిపై సమగ్ర జరగాలి. ఒకే కుటుంబం జీవితాంతం రిజర్వేషన్ లబ్ది పొందుతూ పోతే కోట్లాదిమంది ఉన్న ఈ దేశంలో అందరికీ రిజర్వేషన్ల ఫలాలు ఎలా అందుతాయో పాలకులు గమనించడం లేదు. దేశంలో గౌరవంగా బతకడానికి అవకాశాలు కల్పించకపోవడం వల్ల రిజర్వేషన్లతో పైపూత పూసే యత్నం చేస్తున్నారు. ఈ దశలో రిజర్వేషన్లపై సమగ్ర చర్చ జరగాలి. ఎస్సీ ,ఎస్టీల్లో రిజర్వేషన్లు అందరికీ న్యాయంగా దక్కాలి. ముఖ్యంగా చట్టసభల్లో రిజ్వేషన్లు కొన్ని కుటుంబాలే ఎగురేసుకు పోతున్నాయి. ఇందులో అందరికీ న్యాయం దక్కాలి. దేశంలోని ఎస్సీ,ఎస్టీలు అందరికీ ఈ ఫలాలు దక్కాలనే అవసరాన్ని గుర్తించి అమలు చేసేలా సమగ్ర విధానం రావాలి. కొన్నికుటుంబాలే రాజకీయలబ్ది పొందే యత్నాలను అడ్డుకునేలా చేయాలి. నిజానికి మన విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. అవి సక్రమంగా అమలయివుంటే రిజర్వేషన్లప చర్చ చేసే అవసరం రాదు. కుల, మతాలతో నిమిత్తం లేకుండా ప్రతి పేదవ్యక్తీ హుందాగా జీవించేలా చూడటమే ప్రభుత్వాల లక్ష్యం కావాలి. అయితే ఇప్పుడున్న ఎస్సీ,ఎస్టీలు అందరితో సమానంగా ఎదగాలంటే రిజర్వేషన్లు సమానంగా అందించడం మినహా ప్రభుత్వం ముందు మరో మార్గం లేదనే చెప్పాలి. ఎస్సీ వర్గీకరణపై విపక్షాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా చివరకు ఒప్పుకోక తప్పలేదు. రాజకీయంగా కీలకమైన అంశానికి పార్టీలకు అతీతంగా మద్దతు లభించింది. విపక్షాలు తొలుత అనుమానాలు వ్యక్తం చేసినా, ఎక్కడ తాము ఆ వర్గాలకు వ్యతిరేకం కావలసి వస్తుందేమో అన్న భయంతో అన్ని పక్షాలు మద్దతు ఇస్తూ, వర్గీకరణకు తాము వ్యతిరేకం కాదని చెప్పాయి. మొత్తంగా ఇప్పుడు ఈ రిజర్వేషన్ల వర్గీకరణ అన్నది అత్యతంత వెనకబడిన మాది, మాదిగ ఉపకులాలకు ఎంతో మేలు చేకూరుస్తుంది. ఇదే సందర్భంగా మొత్తం ప్రక్రియపై చర్చించాలి. రాజకీయంగా ఏళ్లుగా రిజర్వేషన్ లబ్ది పొందుతున్న కొన్ని కుటుంబాలు నిరంతరంగా లబ్ది పొందకుండా చూడాలి. మిగతా కుటుంబాలకు కూడా ప్రయోజనాలు చేకూరాలన్న సంకల్పాన్ని ప్రకటించాలి. ఈ కులాల్లోని అన్నివర్గాల ప్రజలకు దీనివల్ల లబ్ది చేకూరిందా లేదా అన్నది చూడాలి. రిజర్వేషన్లను కేవలం అవసరమైన వారికే కల్పించేలా చూడాలి. ఇప్పటికే లబ్దిపొందిన కుటుంబాలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేలా చట్టం చేయాలి. అప్పుడే రిజర్వేషన్ ఫలాలు అందరికి అందుతాయి. సుప్రీం తీర్పును స్వాగతిస్తూ అవసరమైతే పార్లమెంట్ చర్చించాలి. చట్టసభల్లో రిజర్వేషన్లు కొందరికే పరిమితం కాకుండా చూడాలి. అందరికీ రాజకీయంగా లబ్ది పొందేలా చూడాలి. అప్పుడే రిజర్వేషన్ల ఫలితం అందరికీ దక్కుతుంది.

## ఎస్సీలకు చాలా దురదృష్టకరమైన రోజు

### వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### దళిత జాతిని విడదీయడంలో సుప్రీం భాగస్వామ్యం

### వర్గీకరణ తీర్పుపై మాజీ ఎంపీ హర్ష కుమార్

అమలాపురం,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఎస్సీలకు ఈ రోజు చాలా దురదృష్టకరమైన రోజు అని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ చేస్తూ భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై మాజీ ఎంపీ హర్ష కుమార్ స్పందించారు. ఈ వర్గీకరణను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇదిదుర్దినం అన్నారు. ఐక్యమత్యంగా ఉన్న జాతిని విడదీయాలనే కుతంత్రంలో సుప్రీంకోర్టు కూడా



భాగస్వామ్యం కావడం విచారించాల్సిన విషయం అని వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు రాజ్యాంగానికి లోబడి ఉండాలా? పార్లమెంట్‌కు లోబడి ఉండాలా? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు రాజ్యాంగానికి లోబడి ఉండకుండా ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఇచ్చిందన్నారు. ఫిబ్రవరి నెలలో తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఇవాళ హడావిడిగా తీర్పునిచ్చిందని హర్షకుమార్ పేర్కొన్నారు. బాబ్రీ మసీద్, అయోధ్య రామమందిరం తీర్పు తరహాలోనే ఎస్సీ వర్గీకరణపై తీర్పునిచ్చారని వ్యాఖ్యానించారు. ఎససీ వర్గీకరణ తీర్పు ఒక కుట్ర అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు హర్షకుమార్. దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాలు అసెంబ్లీల్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్మానం పంపినా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని హర్షకుమార్ ప్రకటించారు. గురువారం నాడు ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పునిచ్చింది. నాటి ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పును ప్రస్తుత ధర్మాసనం కొట్టేసింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పుపై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మందకృష్ణకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. 1978 నుంచి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా శాసనసభ లోపల, బయట మద్దతునిచ్చామని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులోకి తెస్తాం. మడకశిరలో రూ.60 కోట్లతో రింగ్‌రోడ్డు నిర్మిస్తాం. ఈ ప్రాంతంలో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తాం. పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తాం. పేదలందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4లక్షల ఆర్థిక సాయం



చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర నియోజకవర్గంలో ఉన్న గుండుమల గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘనస్వాగతం పలికారు. గుండుమల గ్రామంలో లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. గుండుమల గ్రామానికి చెందిన రామన్నకు ముఖ్యమంత్రి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం రామన్న కుటుంబ సభ్యులతో ఆయన ముచ్చటించారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం వెళ్లిన సీఎం చంద్రబాబు గుండుమల గ్రామమంతా కలియతిరిగారు. 'ఏమమ్మా బాగున్నారా' అంటూ మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మల్బరీ రైతు రంగనాథ్ తోటతో పాటు మల్బరీ పంటను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో మాట్లాడిన రైతు రంగనాథ్.. పట్టు రైతులను ఆదుకోవాలని సీఎంని కోరారు. ప్రోత్సాహకాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం పట్టు రైతులను ఎంత మాత్రం ఆదుకోలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం కంపు కంపు చేశారంటూ మండిపడ్డారు. పట్టు రైతులను ఆదుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు హామీ ఇచ్చారు. మరోవైపు గ్రామంలోని కరియమ్మ దేవాలయంలో చంద్రబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా గుండుమల గ్రామస్తులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి మాట్లాడారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛను డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, జౌళి శాఖల మంత్రి సవిత, టిడిపి నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది.పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్దిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్దిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని గురువారం ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారని చెప్పారు. పేదల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రజలకు చేరువైందని వ్యాఖ్యానించారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు అని అన్నారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియాకు ఆయన స్పందించారు. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన షూటర్ స్విప్నల్ కుశాలెకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. మన దేశానికి మరో పతకం దక్కడం సంతోషాన్ని కలిగించింది. 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్యం సాధించిన యువ షూటర్ స్వప్నిల్ కుశాలెకు హృదయపూర్వక అభినందనలు. ఈ ఒలింపిక్స్ లో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వేకువజామునే మొదలైంది. ఎమ్మెల్యేలు, అధికారులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. విజయవంతంగా పెన్షన్ల పంపిణీపై విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒకటో తేదీన తెల్లవారి 6 గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే తమ కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే తమకు ఆశీస్సులు అని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం... ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని జనసేన నేత నాగబాబు అన్నారు. సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలు చేస్తామని ఆయన చెప్పారు. పిఠాపురంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాగబాబు, పీ.హరిప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి నాగబాబు పెన్షన్లు అందజేశారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ వెల్లడించింది.

# 'వర్గీకరణ' మహోద్యమం..

'పోరాడితే పోయేది ఏమీలేదు.. బానిస సంకెళ్లు తప్ప'.. ఇది స్ఫూర్తి దాయక చైతన్య నినాదం.. పోరాటాల కొలిమికి ఆజ్యం పోసిన రణనాదం.. అణగారిన వర్గాలకు పిడికిలి బిగించమని ఉసిగొల్పిన సమరనాదం.. 'లక్ష్యం' కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టమన్న 'దార్శనిక 'వాదం.. ఈ స్ఫూర్తితోనే భావితరాల బాగుకు.. బడుగుల్లోని ఒక వర్గం న్యాయమైన వాటా కోసం నినదిస్తూ కదిలింది. మూడు దశాబ్దాలుగా ప్రజా క్షేత్రంలో ఊపిరి సలపని పోరాటాలు చేస్తూ వచ్చింది. 'వర్గీకరణ'తోనే అణగారిన వర్గాల్లో 'సమన్యాయం' దక్కుతుందని నిజంగా నమ్మింది.. అదే తమ ధ్యేయమని.. ప్రకటించింది.

లక్ష్య సాధనకు విశ్రమించక ఊరూ,వాడా..ఏకం చేసింది. ఢిల్లీ నుంచి గల్లీకి.., గల్లీ నుంచి ఢిల్లీకి అనేక సార్లు..అనేక మార్లు పరుగులు పెట్టింది. న్యాయం నిర్దేశించ లేని ప్రభుత్వాలు., వ్యాయామం చాలించి.. విభజన' వాదాన్ని వివాదం చేస్తూ తమ వంతు లబ్ధికి ఇన్నేళ్లుగా నానా తంటాలు పడుతూ వచ్చాయి. వర్గీకరణ వివాదానికి.. తమ తెలివిని, అత్తెసరు స్వార్థాన్ని జోడించి..రాజ్యాంగం రంగును పులిమాయి. చివరాఖరుకు అది సున్నిత అంశంగా తెలుస్తూ అపైసుప్రీం' ఖాతాలో వేసి.. చేతులు దులుపుకున్నాయి.. అత్యున్నత న్యాయ స్థానం తీర్పు రాక ముందే.. కాల వ్యవధిని తమకు అనుకూలంగా మల్చుకున్నాయి. ప్రతి ఎన్నికల సందర్భంలో 'విభజన' భజనకు తెరలేపి సోదర సమాజానికి తాంబూలాలు ఎరవేస్తూ వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవలి ఎన్నికల్లో ఇదే జరిగింది.

ఏది ఏమైనప్పటికీ ..అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం గురువారం (1-8-2024) తన తుది తీర్పును వెలువరించింది. వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ.. ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ఆధ్వర్యంలోని ఆరుగురు న్యాయమూర్తుల బృందం విస్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించింది. ఎస్సీ,ఎస్టీ ఉపవర్గీకరణ న్యాయసమ్మతమని తేల్చి చెప్పింది. ఈ అంశమై 2004లో ఇ.వీ.చిన్నయ్య తీర్పును వ్యతిరేకిస్తునట్లు ప్రకటించింది. 6:1 మెజార్టీతో నెగ్గిన రాజ్యాంగ ధర్మాసనం ఉమ్మడి తీర్పుతో జస్టిస్ బేలా త్రివేది విభేదించారు. ఆయన మాత్రం గత నిర్ణయం వైపే మొగ్గుచూపారు. ఈ.వీ.చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆధ్ర ప్రదేశ్ (2004) కేసుల్లో వర్గీకరణ అధికారం, కేంద్రీయ శాసన వ్యవస్థకు మాత్రమే ఉందని.. రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండ దని.. ఉపకులాల వర్గీకరణ అంశం రాజ్యాంగ వ్యతిరేకమని అప్పట్లో సుప్రీం కోర్టు అభిప్రాయ పడింది.

అప్పటి ఈ తీర్పునే 2010లో పంజాబ్ హరియాణా హైకోర్టు ప్రాతిపదికగా తీసుకొని,పంజాబ్ ప్రభుత్వ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించింది. 2006లో పంజాబ్ ప్రభుత్వం, ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50 శాతం కోటా 'వాల్మీకి' సిక్కు..మహజబీలకు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది.. ఏళ్లు కొనసాగుతూ వస్తున్న తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ ఉద్యమంపై హరియాణా,పంజాబ్ హైకోర్టు తీర్పు తన దైన ప్రభావం చూపిస్తూ వచ్చింది. అప్పటి తీర్పును ఖండిస్తూ.. సుప్రీం ధర్మాసనం తాజా తన తీర్పులో వ్యవస్థాగత వివక్ష కారణంగానే ఎస్సీ ,ఎస్టీల్లోని ఉపవర్గాలు అభివృద్ధి సాధించలేక పోతున్నాయని,ఒక కులమే అయినప్పటికీ..ఉపకులాల ప్రత్యేక అభివృద్ధికి రాజ్యాంగంలోని 14వ అధికరణ అవకాశం కల్పిస్తుందని..అందుకు రాజ్యాంగ బద్ధంగా తాము వర్గీకరణకు



ఆదేశిస్తున్నామని మెజార్టీ ధర్మాసనం స్పష్టం చేసింది.

విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటా యించిన రిజర్వేషన్లను వర్గీకరించి..ఉప వర్గాలకు దామాషా కోటా కల్పించే అధికారం.. రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పిస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. 'సుప్రీం' తీర్పు తెలుగు రాష్ట్రాలతో సహా.. దేశ వ్యాపంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు..అప్పట్లో సీఎంగా కొనసాగుతున్న రోజుల్లో తొలిసారిగా.. సీఎం స్వగ్రామం నారావారిపాలెంలోనే వర్గీకరణ ఉద్యమానికి తొలి అడుగు పడింది. మాదిగ,ఉపకులాల మహోద్యమానికి ఆ వర్గాల మహానేత మందా క్రిష్ణ మాదిగ తొలి బీజం నాటారు. ఉద్యమ సెగల వేడికి అప్పట్లో చంద్రబాబు తాను 'పెద్ద మాదిగనని' తనకు తాను ప్రకటించుకున్నారు. గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో మాదిగ,ఉపకులాల సమూహం.. ఉద్యమ సారథి మందాక్రిష్ట మాదిక నాయకత్వంలో వ్యూహాత్మకంగానే వ్యవహరించింది. సుప్రీం తీర్పును..తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు,రేవంత్ రెడ్డిలు సానుకూలంగా స్పందించారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి శాసన సభ సమావేశాల్లో ఓ అడుగు ముందుకు వేసి..వర్గీకరణ విధానాన్ని తాము తక్షణం అమలు పరుస్తామని, తీర్పునకు ముందే వెలువరించిన ప్రభుత్వ నోటిఫికేషన్ల సమీక్షించి.. వర్గీకరణ కోటా అమలు పరుస్తామన్నారు. పీడిత జాతి ఏకమొత్తంలో ఒక్కటే అయినప్పటికీ..వ్యవస్థాగత వివక్షను నిలువరించే క్రమంలో..కొనసాగిన వర్గీకరణ పోరాటాన్ని న్యాయమైన వాటా కోసం ఆరాటమే తప్ప.. అది అంతర్గత పోరాటం కాదని.. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎవరైనా సరే ఇప్పుడు అంగీకరించక తప్పదు.

– మహమ్మద్ షఫీ అహ్మద్...
సూర్యవాస్తవం, ప్రతినిధి:

## వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాము: సీఎం రేవంత్ రెడ్డి

–మాదిగ సోదరులకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తుంది

– వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును బీ.ఆర్.ఎస్ పార్టీ స్వాగతిస్తుంది

తెలంగాణ సూర్య వాస్తవం: దేశంలోనే వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో తీర్పు రావడంతో ఆయన దీనిపై స్పందించారు.తాము ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. తనతో పాటు మంత్రి వర్గ సహచరులు ఎస్సీ వర్గీకరణ అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటి వరకూ విడుదల చేసిన ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ల విషయంలోనూ వర్గీకరణను అమలు చేస్తామని తెలిపారు. అవసరమైతే ఆర్డినెన్స్ ను తెచ్చి వర్గీకరణను అమలు చేస్తామని తెలిపారు. ఏబీసీడీ వర్గీకరణను అమలు చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. మాదిగ సోదరులకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని



ఆయన తెలిపారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ స్వాగతిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన పోరాట విజయమిదన్నారు. మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని చెప్పారు. ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలన్నీ ఓట్ల రాజకీయం చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఒకే పార్టీలో వర్గీకరణకు మద్దతుగా ఒక వర్గం, వ్యతిరేకంగా ఓ వర్గం వాదనలు వినిపిస్తూ ఎస్సీలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాత్రమే ఎస్సీ వర్గీకరణలో మిగతా పార్టీల మాదిరిగా ఒకే పార్టీలో మేము రెండు వాదనలు వినిపించలేదన్నారు. ఒక్క కేసీఆర్ మాత్రమే ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయ కోణంలో ఆలోచించారన్నారు. ఎస్సీ వర్గీకరణ నా బాధ్యత అని కూడా కేసీఆర్ చెప్పిన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారని ఆయన గుర్తు చేశారు

## గెలిచిన వారు.. ఓడిపోయిన వారిపై
# పగసాధిస్తారా?

మొదటిపేజీ తరువాయి..

వైసీపీ నేతలు ఒక్కరు కూడా మీడియా ముందుకు రాని పరిస్థితి. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఏపీ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు కొనసాగిస్తాను అన్న చంద్రబాబు నేడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆశ పెట్టి...పేదల కడుపు కొట్టారని విమర్శించారు. రెడ్ బుక్ పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇన్ని పథకాలు నాశనం చేశారని.. అయినా పర్లేదు కానీ విద్య, వైద్యం పథకాల జోలికి వెళ్ళద్దని బాబు, లోకేష్, పవన్‌లకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబును ఒక విషయంలో అభినందిస్తున్నాను...బాబు తన సామాజిక వర్గం ద్వారానే విజయం సాధించగలిగారు అని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ కులాల గురించి ప్రస్తావించ లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏదో తప్పు చేశామని ప్రజల్లో తప్పుడు అభిప్రాయం వెళ్ళిందన్నారు. జగన్ కార్యకర్తలతో మాట్లాడి బలపడుతున్నారని.. ఈ రకంగా జగన్ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చంద్రబాబు పెట్టిన బ్రాండ్లు ఇప్పుడు కొనసాగుతున్నాయన్నారు. తాను తప్పు చేసినట్లు అయితే ఏ శిక్షకైనా సిద్ధమే అని స్పష్టం చేశారు. వాసుదేవరెడ్డి దగ్గర తాను కీలుబొమ్మగా బ్రతక వలసిన అవసరం లేదన్నారు. నీతి నిజాయితీగా నిలబడ్డానని చెప్పుకొచ్చారు. నాకు ఎవరైనా డబ్బులు ఇచ్చారని నిరూపిస్తే ఉరివేసుకుని చస్తాను. నా కుమార్తె ఓడిపోవడానికి గల కారణాలు నేను చెప్పదల్చుకోలేదు. గెలిచిన ఎంపీ, ఎమ్మెల్యే ఏ గ్రామంలో అయినా సేవచేశారు. మా పార్టీ నుంచి వేరే పార్టీలోకి వెళ్లిన వారు ఇప్పుడు గెలిచారు. రాజకీయాల్లో ఖర్చు పెట్టకుండా ఎవరూ పనిచేయట్లేదు. సీఎం రిలీఫ్ ఫండ్ నాలాగా ఎవరూ తీసుకురాలేదు' అని చెప్పుకొచ్చారు. మద్యపానాన్ని తగ్గిస్తామని చెప్పి రెండు నెలలు అయిందన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి తమ గవర్నమెంట్‌ను పడగొట్టారని అన్నారు. మదనపల్లి ఆర్డీఓ ఆఫీసులో రికార్డులు తగలపెట్టారని.. అవన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయి కదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఎవరూ తప్పు చేయలేదా అని అడిగారు. నేను ప్రశ్నిస్తే నా ఇంటిని కూలగొడతారు.పేదవాళ్ళను ఓడించడానికి పెత్తందార్లు అందరూ ఒక్కటిగా వచ్చి ఓడించారు. మైన్స్ అన్నీ చంద్రబాబు సామాజిక వర్గం వారివే ఉన్నాయని అంటూ నారాయణ స్వామి వ్యాఖ్యలు చేశారు.

## ఒక్కరోజే 96శాతం పెన్షన్ పంపిణీ

అమరావతి,ఆగస్ట్1(సూర్య వాస్తవం): ఏపీ వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ దాదాపు పూర్తయ్యింది. రాష్ట్ర వ్యాప్తంగా 96శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు. ఒక్క రోజులోనే పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శుల ద్వారా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. సత్యసాయి జిల్లా మండకశిర మండలం గుండుమలలో సీఎం చంద్రబాబు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛను డబ్బులు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం 4గంటల సమయానికి 96శాతం పింఛన్లు పంపిణీ చేసినట్టు అధికారులు వెల్లడించారు. మిగిలిన నాలుగుశాతం పెన్షన్లు పంపిణీ చేసేలా సచివాలయ ఉద్యోగులు ప్రయత్నిస్తున్నారు. అత్యధికంగా కృష్ణా జిల్లా, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో పెన్షన్ల పంపిణీ జరిగింది.

## పొన్నవోలుకు పోలీస్ భద్రత కుదరదన్న హైకోర్టు

అమరావతి,ఆగస్ట్1(సూర్య వాస్తవం): పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అనర్హులని ఏపీ హైకోర్టు తేల్చి చెప్పింది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ పొన్నవోలు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజ్యాంగ, చట్టబద్ధ పదవులు నిర్వహించినంత మాత్రాన పోలీసు భద్రతకు అర్హులు కాదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రాణహాని లేదని సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఇప్పటికే తేల్చిందని దర్మాసనం గుర్తు చేసింది. కమిటీ నివేదికపై అభ్యంతరాలుంటే సవాల్ చేసుకోవాలని సూచించింది. ప్రాణహాని ఉందని నిర్ధరణ జరిగి, ప్రభుత్వం భద్రత కల్పిస్తే ఆ ఖర్చు పొన్నవోలే భరించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# మాజీమంత్రి టార్గెట్‌గా మదనపల్లె విచారణ

### డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయన్న శ్రీకాంత్ రెడ్డి


అమరావతి,ఆగస్ట్1(సూర్య వాస్తవం): మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసులో జరిగిన అగ్నిప్రమాదం కేసు పక్కదారి పట్టిందని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. వాస్తవాలు బహిర్గతం కావాలని అందరూ కోరుకుంటారని కానీ విచారణ పూర్తిగా పక్కదారి పట్టిందని విమర్శించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేసుకుని ఈ విచారణ జరుగుతోందని చెప్పారు. అక్కడ ఉన్న రికార్డులు కలెక్టర్ ఆఫీసులో కూడా ఉంటాయని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు గౌతమ్ అనే వ్యక్తి అక్కడ ఉన్నారని చెప్పారు. అతను టీడీపీ సానుభూతి పరుడు కాదా..? అని ప్రశ్నించారు. అంతమాత్రాన అతని ద్వారా చంద్రబాబుకు సంబంధం ఉందని తాము చెప్పలేము కదా.. అని నిలదీశారు. రెండు నెలలు గడిచినా మేనిఫెస్టో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తల్లికివందనం అడ్రెస్ లేదని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ. 15 వందలు ఇచ్చేదెప్పుడుని నిలదీశారు. ఏ పథకాన్నీ అమలు చేయకుండా సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేయటం సరికాదని ధ్వజమెత్తారు. తమ వైపు తప్పులు ఉంటే సూచించాలని అన్నారు. అలా కాకుండా కేవలం బురదజల్లటమే పనిగా పెట్టుకోవద్దని హితవు పలికారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయవద్దని గడికోట శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

## కోవర్టుల వినతులు స్వీకరించవద్దు

### -ఐటీ శాఖ మంత్రిని కోరిన సి బి యన్ ట్రస్ట్ చైర్మన్ జి.అభినేత్ర

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం

తెలుగుదేశం పార్టీలో ఇతర పార్టీలకు కొమ్ము కాస్తూ పదవుల కోసం వేట సాగిస్తున్నారని నారా లోకేష్ కి విన్నవించినట్లు అభినేత్ర తెలిపారు



విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఇతర పార్టీల నాయకులకి కొమ్ముకాస్తూ పార్టీ కానీ వారిని తీసుకువచ్చి పదవులు వేట కొనసాగిస్తున్నారని అటువంటి వారి మాటలు నమ్మవద్దు పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకి పార్టీలో ప్రాధాన్యత కల్పించి పదవి బాధ్యతలు అప్పజెప్పాలని లోకేష్ బాబును కోరడం జరిగిందని సానుకూలంగా స్పందించి పార్టీ కోసం ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గుర్తుపెట్టుకుంటుందని పార్టీ బలోపేతానికి అభివృద్ధి చేసిన నాయకులను కార్యకర్తను విస్మరించబోమని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మల్లన్న సేవలో సీఎం చంద్రబాబు

నంద్యాల సూర్య వాస్తవం



సీఎం చంద్రబాబు శ్రీశైలంలోని మల్లన్న ఆలయానికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. నేడు చంద్రబాబు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. మడకశిర మండలంలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఉదయం సున్నిపెంటకు హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం చంద్రబాబుకు మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, గొట్టిపాటి రవికుమార్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

## కృష్ణా నదికి జలహారతి ఇచ్చిన చంద్ర బాబు

నంద్యాల సూర్య వాస్తవం:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైల క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల



దర్శనానంతరం ఉదయం 12-30 గంటలకు శ్రీశైలం ప్రాజెక్టు చేరుకొని రాయలసీమ నీటిపారుదలకు సంబంధించి అన్ని ప్రాజెక్టులకు ముఖ చిత్ర మ్యాప్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించారు.శ్రీశైలం డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిశీలన అనంతరం కృష్ణానదికి జలహారతినిచ్చి కృష్ణమ్మకు చీరే సారే నీటిలో వదిలి వాయనం సమర్పించారు.శ్రీశైలం డ్యామ్ ఎస్ఈ శ్రీరామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సీఎంకు నివేదించారు.శ్రీశైలం ప్రాజెక్టు పరిశీలనఅనంతరం కృష్ణానదికి జలహారతినిచ్చి కృష్ణమ్మకు చీరే సారే నీటిలో వదిలి వాయనం సమర్పించారు.

## భరోసా భరోసా పెన్షన్లతో లబ్ధిదారులు ఆనందం : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి తెలిపారు. గురువారం నగరంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనిఖీ చేశారు. స్కావెంజర్స్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీలో లబ్దిదారులతో నేరుగా ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉదయం 6గంటలకే నాలుగు వేల రూపాయల పెన్షన్ అందిందని మెజార్టీ లబ్దిదారులు తెలిపారు. ఒకరిద్దరికి పెన్షన్ అందలేదని ఎమ్మెల్యే దృష్టికి రాగా వెంటనే అధికారులు స్పందించి నగదు అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో 19,191 మందికి పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. వీరికి ఎనిమిది కోట్ల ముప్పయ్ లక్షలు పంపిణి చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు నాలుగేళ్లు సాగదీసిందని విమర్శించారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన మొదటి నెలలోనే పెండింగ్ నెలలతో కలిపి ఇచ్చిన హామి మేరకు నాలుగు అందిస్తోందని చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్, దంపూరు భాస్కర్, బిజి కృష్ణ యాదవ్, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, పుష్పావతి, కార్పోరేటర్ దూది కుమారి, జనసేన నాయకులు పొలకల మల్లికార్జున్, రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, నైనార్ శ్రీనివాస్, బాబ్జీ, ఆనంద్, రాజేష్ ఆచ్చారి, వెంకటేష్, బాలాజీ, సుధా పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలపై వేధింపులు ఆపాలి: ఏఐటీయుసి

పత్తికొండ టౌన్,(సూర్య వాస్తవం ):

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూలు ఆయాల సమస్యలు పరిష్కరించాలని,రాజకీయ నాయకుల ఒత్తిడి ఆపాలని ఏఐటీయూసీ తాలూకా సమితి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.క్రిష్ణయ్య ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష,కార్యదర్శులు జి . నెట్టికంటయ్య ఎం.రంగన్న లు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ బాబు కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలను గత ప్రభుత్వంలో ఉన్న వాళ్ళని పనిలో నుండి విరుమించుకోవాలని స్థానిక రాజకీయ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా పనిలో నుండి తొలగించారు. గత 15 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో పని చేస్తూ నెల నెల జీతాలు రాకున్నా పస్తులు ఉండలేక అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటూ పనిచేసాము.గత 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు కసువు కొట్టకూడదని రూములలో చెత్త వలన విష పురుగులు ఉంటాయని బదులలో పెద్ద వాళ్ళు కసువు వూడ్చాలని వారికి నెలకి 200 రూపాయలు ఇచ్చేవారు.ఈజీతం కూడ 8 నెలల ఒకసారి ఇచ్చే వారు.200 ల రూపాయలతో పూటా కూడా గడవడం లేదని ప్రభుత్వాలపై ఉద్యమాల ద్వారా ఒత్తిడి తీసుకు వచ్చిరోజుకు 200 రూపాయలు చెప్పనా నెలకు 6000 రూపాయలు జీతం ఇచ్చే విధంగా సాధించుకోవడం జరిగింది.15 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను అర్ధాంతరంగా నిర్ధాక్షణంగా నిబంధనలకు విరుద్ధంగా తొలగిస్తున్నారు 2022 నుండి ఇప్పటివరకు దాదాపుగా 23 నెలల జీతాల పెండింగ్ బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదు.ఒక ప్రక్క పెండింగ్ జీతాలు రాక మరోపక్క స్థానిక రాజకీయ నాయకుల వేధింపులతో సతమతమౌతు మానసిక ఒత్తిడితో అనారోగ్యాలకు గురై తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు కావున ఎమ్మెల్యే దీనిపై చర్యలు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.సుంకమ్మ.నియోజకవర్గ స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు సిద్ధమ్మ.



తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా డిప్యూటీ కార్యదర్శి బి మాదన్న.ఏఐటియుసి తాలూకా ఉపాధ్యక్షులు ఎం రాజప్ప. స్కావెంజర్స్ లక్ష్మీదేవి,లక్మమ్మ,సాలమ్మ.మాదేవి, లక్ష్మీదేవి.ఏఐటీయూసీ నాయకులు పెద్ద హుల్తి రవి,ఉచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# జల కాలుష్యంపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఉన్న రాష్ట్ర, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, కేంద్ర భూగర్భ జల సంస్థ లైన బహుళ సంస్థలు ప్రస్తుతం నీటికి సంబంధించిన సమస్యలకు వస్తున్నాయని, అటువంటి సంస్థలు ముఖ్యమైన విషయాలపై తీర్పు ఇచ్చేటప్పుడు ఆలస్యానికి దారి తీయడం వాస్తవం కాదా అని, అలా అయితే అవసరమైన సత్వర నిర్ణయాలు తీసుకొనే విధంగా రాష్ట్ర, కేంద్ర స్థాయిలో అన్ని సంస్థల ప్రాతినిధ్యంతో ఒక కేంద్ర సంస్థను ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయని, ఉన్నట్లయితే దాని వివరాలు, లేకపోతే దానికి గల కారణాలు తెలపాలని ఎంపీ గురుమూర్తి జల కాలుష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకు సమాధానం



కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి సిఆర్ పాటిల్ సమాధానం ఇస్తూ దేశంలో నీటి నిర్వహణ అనేది ప్రాథమికంగా రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వ పాత్ర, బాధ్యతలు మద్దతు ఇవ్వడం వరకు మాత్రమే అని తెలియజేశారు. విభిన్న పాత్రలు, అధికార పరిధి కలిగిన ఏజెన్సీలు నీటి రంగంలో పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బోర్డులు నీటి కాలుష్య నివారణ కాలుష్య నియంత్రణ చట్టం, 1974 కింద ఏర్పాటు చేయబడ్డాయని, ఇవి నీటి ప్రవాహాలు మరియు బావులలో నీటి పరిశుభ్రతను పెంపొందించేందుకు బాధ్యత వహిస్తాయన్నారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర భూగర్భ జల సంస్థ దేశంలోని భూగర్భ జల వనరులను నిర్వహించడం, అన్వేషించడం, పర్యవేక్షించడం, అంచనా వేయడం, పెంపొందించడం తోపాటుగా నియంత్రించడం వంటి అనేక విభాగాల శాస్త్రీయ సంస్థ అని తెలియజేసారు.

## జిల్లా అండర్ బాల బాలికల రూప్ స్కిప్పింగ్ పోటీలు, ఎంపిక

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 10,12,14,16,17,19 బాలబాలికలు రోప్ స్కిప్పింగ్ పోటీలు ఎంపికలు గురువారం లిటిల్ స్టార్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీలు స్థానిక లిటిల్ స్టార్ హై




స్కూల్ ప్రిన్సిపల్ రాజేష్, జిల్లా కార్యదర్శి కె.వెంకటరమణ ఆధ్వర్యంలో సుమారు 7 కేటగిరీలో జరిగాయి. ఇందులో మొత్తం 200 మంది క్రీడాకారులు గాను 60 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. అలాగే ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 10, 11 తేదీలలో రెండు పాటు నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, పిటి రాజేష్, హరీష్, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

## మాదిగ హక్కులను గుర్తించి చంద్రబాబు కృతజ్ఞతలు

అమరావతి, (సూర్య వాస్తవం):

మాదిగ హక్కులను కాపాడుతూ ఎస్సి వర్గీకరణ పై సుప్రీం కోర్ట్ తీర్పు వెల్లడించాం తో మాజీ %ఎ తీ జూ ం% మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు బుదిలి లక్షిపతి హర్షం వ్యక్తం చేసారు. ఈ ప్రక్రియకు సహకరించిన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ గారికి ఎన్డీఏ భాగస్వామ్యక్షాలకి హృదయపూర్వక కృతజ్ఞతలు.ఆయన తెలిపారు. రిజర్వేషన్ ఫలితాలు పొందడం లో మాదిగ కులానికి తీవ్రంగా నష్టం జరుగుతావుందని చంద్రబాబు గుర్తించి ఏ బి సి వర్గీకరణ ప్రవేశపెట్టిన 5సంవత్సరాలు అమలు చేసిన మహానుభావులు చంద్రబాబు నాయుడు అని నికి ఆనాటి అయన ఆలోచనే



న్యాయమైన దాని కోర్టు తీర్పు వేలాదించి దానికి మాదిగ జాతి రుణపడి ఉందానిన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో . కర్నూలుకు చెందిన ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్ మాదిగ, ఒంగోలు జిల్లాకు చెందిన గిరిధర్ మాదిగ, తిరుపతికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భుట్టో మాదిగ లు ఎస్సీ వర్గీకరణ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి, మాదిగల గలాన్ని వినిపించారన్నారు. సుప్రీం కోర్టులో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పట్ల సానుకూలత రావడం చారిత్రాత్మక అంశం అన్నారు. కొన్ని దశాబ్దాల మాదిగల చిరకాల వాంఛను సుప్రీంకోర్టు తీర్పు నెరవేర్చే దిశగా అడుగులు వేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించి అమలు చేయాలని బూదిలి లక్ష్మీపతి కోరారు.

## పెరిగిన పింఛన్ల పంపిణీ ఆనందంగా ఉంది : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

బి.ఎన్ కండ్రిగ,సూర్య వాస్తవం ప్రతినిధి.

బుచ్చినాయుడు కండ్రిగ మండలం,కారణి మిట్ట సర్పంచ్ కే పద్మమ్మ అధ్యక్షతన పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంకు



ముఖ్య అతిధిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారత దేశం లోనే అందరి చూపు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందని, పెంచిన పింఛను అందిచడం,ఆనందంగా ఉందని అన్నారు.త్వరలో అన్న కాంటీన్ ల ఏర్పాటు,ఎన్నికల హామీ ల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని



తెలిపారు.ప్రభుత్వ రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు పంపిణీ కూడా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ త్రివిక్రమరావు,డిప్యూటీ తహశీల్దార్ చంద్రబాబు,టీడీపీ, బీజేపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కుప్పం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి - కడ పిడి

కుప్పం ఆగస్టు 1 సూర్య వాస్తవం

కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు.





శాంతిపురం తహసిల్దార్ కార్యాలయంలో శాంతిపురం, గుడిపల్లి మండలాలకు సంబంధించిన అధికారులతో పిడి సమావేశం అయ్యారు. కుప్పంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అనిమల్ హస్బెండ్రీ జెడి ప్రభాకర్, డిడి ఆరిఫ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వెటర్నరీ అధికారులు పాల్గొన్నారు.

# మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతు కు ముఖ్యమంత్రి అభినందనలు

పుట్టపర్తి (సూర్య వాస్తవం):

మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.గురువారం మడకశిర మండలం గుండుమలలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన



మల్బరీ సాగు చేస్తున్న షెడ్ ను సందర్శించి రైతుతో మాట్లాడుతూ... మల్బరీ సాగులో మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.మల్బరీ సాగు రైతు జి.ఆర్ రంగనాథన్ సాగు చేస్తున్న పట్టు పురుగుల షెడ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించడం చెప్పలేనంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత 15 సంవత్సరాల నుంచి మా కుటుంబం తన తండ్రి సాయంతో మల్బరీ సాగును జీవనోపాధిగా ఎంచుకొని రెండున్నర ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నామని అన్నారు.2022లో పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 58%శ%24 విస్తీర్ణంతో పట్టుపురుగుల పెంపకపు షెడ్డును నిర్మించుకొని పట్టుపురుగుల గుడ్ల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.మల్బరీ తోటను రెండు భాగాలుగా చేసుకొని 300 చొప్పున పట్టు గుడ్లు పెట్టుకొని 260 కేజీల వరకు పట్టు గుడ్లను పొదిగించి కేజీకి సుమారుగా 400 నుంచి 450 వరకు ధర పొంది



ప్రతి పంటకు సుమారుగా 90 వేల వరకు ఆదాయం పొందుతున్నానని అన్నారు. ఈ మల్బరీ సాగుకు 30వేల వరకు ఖర్చు పోను ప్రతి పంటకు 60 వేలు లాభం వస్తుందన్నారు.పట్టుపురుగుల గుడ్లను పెంచుతూ సంవత్సరానికి ఎనిమిది పంటలు పొందుతూ నాలుగు లక్షల ఎనభై వేల వరకు ఆదాయం లభిస్తుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ద్వారా పట్టుపురుగుల షెడ్డు వరండా నిర్మాణం చేపట్టానని తెలిపారు. ఎంజీఎన్ఆర్ జీఎస్ పథకం ద్వారా షెడ్డుకు రాయితీ లభించిందన్నారు. అదేవిధంగా మల్బరీ తోట సాగు కోసం డ్రిప్ పైప్ లైన్స్ కూడా రాయితీగా పొందానన్నారు. మల్బరీ సాగుకు అవసరమైన పట్టు గుడ్లు కేజీకి 50 రూపాయల వరకు ప్రభుత్వం రాయితీ అందించిందని తెలిపారు. పట్టుపురుగులు పెంచే గది శుభ్రం చేయుటకు క్రిమిసంహారక మందులకు సైతం ప్రభుత్వం రాయితీ ఇచ్చి సహకరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.పట్టురీలర్స్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి గత మూడు సంవత్సరాలగా నిలిచిపోయిన పట్టు దారం పై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రి సవితమ్మ,హిందూపూర్ ఎంపీ బి కే పార్థసారథి,మడకశిర ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజు, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,గుండుమల మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి,జిల్లా కలెక్టర్ చేతన్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డిఓ సౌభాగ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## నాటుసారా స్థావరాలపై సెబ్ పోలీసుల దాడులు ..

పత్తికొండ సూర్య వాస్తవం:

తుగ్గలి మండలంలోని రోళ్లపాడు తండా గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న నాటు సారా స్థావరాలపై ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండ్ ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో పత్తికొండ సెబ్ పోలీస్‌లు దాడులు చేశారు.ఈ సందర్భంగా 2100 లీటర్ల బెల్లపు



ఊట, 30 లిటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో పత్తికొండ సెబ్ సీఐ ఆర్.సువర్ణలత, ఎస్ఐ కార్తీక్ సాగర్ సిబ్బంది పాల్గొన్నారు

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

హిందూపురం ఆగస్టు 1. (సూర్య వాస్తవం)



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం రైల్వే స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందినట్లు హిందూపురం రైల్వే ఎస్సై బాలాజీ నాయక్ తెలిపారు గురువారం ఉదయం హంపి ఎక్స్‌ప్రెస్ నుంచి జారి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి హిందూపురం ఆస్పత్రికి తరలించారు మృతుడి ఆచూకీ తెలిస్తే హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్ అందజేసిన గుమ్మనూరు ఈశ్వర్

పామిడి (సూర్య వాస్తవం)

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి ఆదర్శ పాఠశాలలో విద్యారులకు స్కూల్ కిట్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నత




ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మోడల్ స్కూల్ హాస్టల్ లో పర్యటించి విద్యార్థుల మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం ప్రభుత్వ టీ సీ హైస్కూల్ నందు పర్యటించి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం అమలు గురించి పాఠశాల సిబ్బంది తో చర్చించి పిల్లలకు అన్ని సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందించేటట్లు ఉపాధ్యాయులకు కోరారు. ఈ కార్యక్రమం లో గౌస్ పీరా, ప్రభాకర్ చౌదరి, నారాయణస్వామి , జింకల.సంజీవ ,బి మోహన్ క్రిష్ణ, హమిలి గోపాల్ . లక్ష్మి కాంతమ్మ పామిడి పట్టణ, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం...

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కే పి నారాయణస్వామి

అనంతపురం ఆగస్టు 1 టౌన్ సూర్య వాస్తవం

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు కే పి నారాయణస్వామి అన్నారు.



కర్నూలుకు చెందిన ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు జగత్ ప్రకాష్ మాదిగ, ఒంగోలు జిల్లాకు చెందిన గిరిధర్ మాదిగ, తిరుపతికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భుట్టో మాదిగ లు ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి, మాదిగల గలాన్ని వినిపించారన్నారు. సుప్రీం కోర్టులో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పట్ల సానుకూలత రావడం చారిత్రాత్మక అంశం అన్నారు. కొన్ని దశాబ్దాల మాదిగల చిరకాల వాంఛను సుప్రీంకోర్టు తీర్పు నెరవేర్చే దిశగా అడుగులు వేసిందన్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించి అమలు చేయాలని కె.పి నారాయణస్వామి కోరారు.

## గూగూడు దేశంలోనే గొప్ప పుణ్య క్షేత్రం

బి శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల సూర్య వాస్తవం:

మతసామరస్యానికి ప్రతీక గూగూడు కుల్లాయిస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు దేశంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా నిలిచాయని శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు.గురువారంనార్పల మండలం





గూగూడు గ్రామంలో వెలసిన కుల్లాయిస్వామి, ఆంజనేయ స్వామి, సమీపంలోని పెద్దమ్మ స్వామిని కుటుంబ సభ్యులతో కలసి మాజీ శాసన సభ్యురాలు దర్శించుకున్నారు. గ్రామస్తులు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. కుల్లాయి స్వామికి చెక్కర చదివింపులు చేయించారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు హుసేనప్ప,వెంకట చలపతి రాయల్ ప్రత్యేక దర్శనం చేయించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రమణ కుమారి శివయ్య,ఎంపీటీసీ రాజారెడ్డి, ఈఓ శోభ,మండల కోఆప్షన్ సభ్యురాలు సాబిరాబి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

లేపాక్షి ఆగస్టు 1. (సూర్య వాస్తవం):

హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్డీఏ కూటమి ప్రవేశ పెట్టినటువంటి పెన్షన్ మహోత్సవ కార్యక్రమం కల్లూరు గ్రామం లో



అటహాసంగా ప్రారంభించినారు .పంచాయతీ సెక్రెటరీ లక్ష్మప్ప గ్రామ సచివాలయ సిబ్బంది మధు ప్రశాంతి మంజు నాథ్ సంగీత ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామాంజనమ్మ మాజీ సర్పంచ్ నరసింహప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరప్ప మగ్గం నరసింహమూర్తి రిక్షా నరసింహప్ప వి నరసింహప్ప తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆగస్టు ఒకటవ తేదీన ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అనంతపురం పట్టణంలోని సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం సమావేశ భవనం నందు ప్రారంభోత్సవ కార్యక్రమం ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్,జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడి డాక్టర్ శ్రీదేవి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని,బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని,బిడ్డ మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు, అంతేకాక పుట్టిన మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు.



ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్,హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీ కి,ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబ సభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు, ఆగస్టు ఒకటో తేదీ నుండి ఈ నెల ఏడో తేదీ దాకా ఏడు రోజులు పాటు ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి గ్రామంలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్స్ ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిబ్బంది చేత తల్లిపాలపై ప్రజల లో అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,



ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ రవికుమార్,గైనకాలజీ విభాగం అధికారి డాక్టర్ శంషాద్ బేగం, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఆర్ ఎం ఓ డాక్టర్ పద్మజ, పి పి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఇన్చార్జి డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, చిన్నపిల్లల విభాగం డాక్టర్స్ వారి సిబ్బంది ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులు, పాలిచ్చు తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం

గుంతకల్లు ప్రతినిధి( సూర్య వాస్తవం)

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎ%శీ%తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరొసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గుంతకల్లు మండలం పాత కొత్త చెరువు గ్రామంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గురువారం నాడు ఎమ్మెల్యే గుమ్మునూరు జయరాం చేతుల మీదుగా ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు అందించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ రాష్ట్రం అక్కా చెల్లెమ్మలు అవ్వ తాతల కోసం వికలాంగుల సంక్షేమం తెలుగుదేశం పార్టీని తోనే సాధ్యమని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఒకటో తేదీన భరోసా పింఛన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వీటితోపాటు అన్ని విధాల రాష్టం అభివృద్ధి చెందాలన ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎంతో ప్రతిష్టాత్మకంగా పథకాలకు శ్రీకారం చుట్టబోతున్నారనీ ప్రభుత్వం వచ్చి కొన్ని నెలల కాగానే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి అభ్యర్థులపై బురద చల్లడం చాలా సిగ్గుచేటు అన్నారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకం వలన రాష్ట్రం అప్పు ల్లో ఉందన్నారు. ఇవన్నీ సరిదిద్దుకొని సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు, జనసేనపార్టీ నాయకుడు మణికంఠ , బిజెపి పార్టీ



నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వం ఆగస్టు 5 వ తేదీ లోపల తీసుకోవాలి: సి.జి.రాజశేఖర్

పత్తికొండ టౌన్, (సూర్య వాస్తవం):

జనసేన పార్టీ సభ్యత్వం పొందన వారు ఆగస్టు 5 తేదీ లోపల సభ్యత్వం పొందాలని జనసేన పార్టీ సమన్వయకర్త సిజి రాజశేఖర్ పిలుపునిచ్చారు.గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల



సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మెగా అభిమానులకు,జనసేన పార్టీ సానుభూతిపరులు,ప్రతి ఒక్కరు ఈనెల 5 వ తారీఖు లోపల జనసేన పార్టీ తరపున క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని తెలియజేశారు,సభ్యత్వం తీసుకోవడం వల్ల మీకు మీ కుటుంబ సభ్యులకు కొండంత అండగా ధైర్యంగా ఉంటుందని తెలియజేసారు,సభ్యత్వం తీసుకున్న క్రియాశీలక సభ్యులకు 1 జీవిత భీమా 5 లక్షలు.2 ప్రమాద భీమా 50,000/- లక్షలు పొందవచ్చని అన్నారు. జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం కావలసినవి 1.ఆధార్ కార్డ్.2.పాస్ పోర్ట్ సైజ్ ఫోటో 3.నామీని ఆధార్.4.నగదు 500/- రూపాయలు.5.పర్మినెంట్ ఫోన్ నెంబర్.ఇప్పటి వరకు జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు వార్షిక సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలి అన్నారు.పత్తికొండ నియోజకవర్గంలో అనుమానం వుంటే కింద కనపరిచిన మొబైల్ నెంబర్ 9154130010 కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## గొల్లపురంలో ఎస్సీ వర్గీకరణ సంబరాలు

హిందూపురం రూరల్ ఆగస్టు 1. (సూర్య వాస్తవం)

భారత అత్యున్నత సుప్రీంకోర్టు న్యాస్థానంఎస్సీ వర్గీకరణ సమంజసమేననితీర్పు వెలువడించడంతో ఎమ్మార్పీఎస్ నాయకుల్లో హర్షం వ్యక్తం అవుతుంది ఈ సందర్భంగా హిందూపూర్ రూరల్ గొల్లపురం గ్రామంలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి టి గంగాధరప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు సుప్రీంకోర్టు న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలుపుతూ డాక్టర్ బాబా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఉమ్మడి రాష్ట్రంలో మాదిగలు రిజర్వేషన్లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు,ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ ఎమ్మార్పీఎస్ ప్రముఖ నాయకుడు కేవిన్ బాబు నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించామని ఈ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని టి గంగాధర్ తెలిపారు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలని చేపట్టినఉద్యమాలకు ఊరట కల్పించే విధంగా నేడు సుప్రీంకోర్టు న్యాయస్థానం తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు మాదిగలకు విద్యా ఉద్యోగ ఉపాధి తదితర రంగాల్లో సరైనటువంటి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి



సుప్రీంకోర్టు న్యాయస్థానం సూచించడం ఎంతో శుభ పరిణామమని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిమ్మరాజు అశ్వర్థ ప్ప రాజు రవి గోపి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సమస్యల పరిష్కార నిరసన ఉద్యమానికి అంధ్రప్రదేశ హిందూపురం రైతు ప్రజా సంఘాల మద్దతు

హిందూపురం టౌన్ ఆగస్టు 1. (సూర్య వాస్తవం)

హిందూపురం పట్టణం లోని పట్టు గూళ్ల మార్కెట్ లో హిందూపురం రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ముఖ్యఅతిథి గా ఒపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు విశిష్ట అతిథులు గా బహుజన సమాజ్ పార్టీ నాయకులు శ్రీ రాములు రైతు సంఘం నాయకుడు జయ రామిరెడ్డి పాల్గొన్నారు ప్రసంగీకులు మాట్లాడుతూ



700మంది రైతులు ప్రాణాలు కోల్పోయి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి చట్టాలను రద్దు చేయించి న ఘనత చరిత్ర లో రైతుల దేనని రైతుల ప్రాణాలు తీసిన అధికారులకు స్వాత్ర%శీ% త్ర్య దినోత్సవం నాడు పతకాలు పురస్కారాలు అందజేయడం అసహ్యకరమైన విధానమని దీన్ని రైతు ప్రజా సంఘాలు ఖండిస్తూ వ్యతిరేకస్తున్నామని అన్నారు హత్యలు చేసిన వారికి శిక్షిస్తారని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేస్తే గౌరవించటం అవమానవీయ ఘటన అని అన్నారు మొత్తం దేశంలోని రైతులకు అన్ని పంటల కొనుగోలుకు ఎమ్మెస్పికి హామీ ఇచ్చేలా చట్టం చేయాలి మరియు డా. స్వామినాథన్ కమిషన్ నివేదిక ప్రకారం పంటలకు ధరలు నిర్ణయించాలి రైతులు కార్మికులకు పూర్తి రుణమాఫీభూసేకరణ చట్టం 2013ని దేశవ్యాప్తంగా మళ్లీ అమలు చేసి భూసేకరణకు ముందు రైతుల లిఖితపూర్వక సమ్మతిని కలెక్టర్ రేటుకు 4 రెట్లు పరిహారం అందించే విధానాని అమలు చేయాలి లఖింపూర్ ఖిరీ మారణకాండకు కారకులైన వారిని శిక్షించి, బాధిత రైతులకు న్యాయం చేయాలని 2020-21లో జరిగిన రైతుల ఉద్యమ కేసులన్నింటినీ ఎత్తివేయాలని కోరారు.భారతదేశం ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి వైదొలిగింది మరియు అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను నిలిపివేయాలి రైతులు, రైతు కూలీలకు పింఛన్లు ఇవ్వాలిప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మెరుగుపరచి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలివిద్యుత్ సవరణ బిల్లు 2020ని రద్దు చేయాలి

ఏం ఎన్ ఆర్ ఈ జి ఏ కింద సంవత్సరానికి 200 రోజుల ఉపాధి, 700 రూపాయల వేతన భత్యం ఇవ్వాలి మరియు ఏం ఎన్ ఆర్ ఈ జి ఏ వ్యవసాయంతో కలపాలి నకిలీ విత్తనాలు పురుగుమందులు ఎరువుల కంపెనీలపై కఠిన శిక్షలు జరిమానాలు విధించేలా నిబంధనలు రూపొందించి విత్తనాల నాణ్యతను మెరుగుపరచాలి కారం, పసుపు, ఇతర మసాలా దినుసుల కోసం జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి. రాజ్యాంగంలోని 5 జాబితాలను అమలు చేసి గిరిజనులకు నీరు అటవీ భూమిపై హక్కులు కల్పించడం ద్వారా గిరిజనుల భూములను కంపెనీలు కొల్లగొట్టడాన్ని అరికట్టాలి.అని రైతు శ్రేయస్సు దేశ శ్రేయస్సు అని అన్నారు ఈ కార్యక్రమం లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రవి కుమార్ పట్టు గూళ్ల వీవర్స్ అసోషియేషన్ మొండ్ అన్సార్ ఖలీల్ బాషా ఖాజా .పట్టు గూళ్ల రైతులు చైతన్య సంస్థ సభ్యులు. ముస్లిం నాగారా సభ్యులు టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘం షేక్ షబ్బీర్. మైనారిటీ నాయకుడు దాదు కిసాన్ సంఘం నాయకులు పలవీందర్సింగ్ భగవాన్ సింగ్.తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## సంక్షేమం,అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కందికుంట

కదిరి ఆగస్టు 1( సూర్య వాస్తవం ):

సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మున్సిపాలిటీలోని 13, 14 ,15 వార్డులలో టిడిపి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటా తిరుగుతూ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పెన్షన్లను అందజేస్తున్నారన్నారు. ప్రజల మధ్య పండగ వాతావరణం లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుండడం హర్షించదగ్గ విషయం అన్నారు.చంద్రబాబు ఆలోచన పేదల



కోసమని వారి కళ్ళల్లో ఆనందం స్పష్టంగా కనబడుతున్నదన్నారు. ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతుందని , వికలాంగులు, వితంతువులు వృద్ధులకు మనోధైర్యం ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. 55 రోజుల్లో రెండోసారి పెన్షన్ పంపిణీ కార్యక్రమంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలుపుతూ చంద్రబాబు వస్తేనే రాష్ట్రంలో మంచి పరిపాలన ఉంటుందని ప్రజలు గ్రహించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండే అమలు చేస్తున్నామని వందకు వంద శాతం అమలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. టిడిపి డైమండ్ ఇర్ఫాన్ తో పాటు ఆయా వార్డుల ఇన్చార్జులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి శాస్త్ర చికిత్స గౌనులు,మాస్కులు అందచేత

కదిరి ఆగస్టు 1,( సూర్య వాస్తవం )

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి పూర్వపు కార్యదర్శి డాక్టర్ సి.వి .మదన్ కుమార్ డయాలసిస్ విభాగానికి శాస్త్ర చికిత్స గౌనులను మాస్కులను గురువారం అందజేశారు.కదిరి గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ ఎండి హుస్సేన్ కు అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ కదిరి ప్రెసిడెంట్ తాయి నితిన్ అధ్యక్షత




వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్ కేసులు ఎక్కువని, దీని వలన ఎక్కువమంది కిడ్నీ జబ్బు బారిన పడుతున్నారని, ఇటువంటివారు ఖరీదైన చికిత్స నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లేవారని, కానీ ఇటీవల కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలోనే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని. ఈ డయాలసిస్ విభాగానికి తన వంతు సహకారంగా డాక్టర్ సి. వి. మదన్ కుమార్ దాదాపు 35 వేల రూపాయలు సంబంధించిన డయాలసిస్ సర్జికల్ సామాగ్రిని అందజేయడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో కదిరి ప్రాంత వైద్య విభాగానికి సంబంధించి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగార్జున , పచ్చి పులుసు రాఘవేంద్ర, శ్రీనివాస్ ప్రశాంత్, కిషోర్ కుమార్ రెడ్డి, రంజిత్, తాయి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, అభినయ్, గణేష్, నామా రఘు, రాజీవ్, రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన పరిటాల సునీత

అనంతపురం (సూర్య వాస్తవం):

ఉపాధి హామీ కూలీల వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే పరిటాల సునీత. గురువారం నాడు వెంకటాపురం గ్రామంలో ఉదయం 6 గంటలకే పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పొలాల్లో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి పెన్షన్ డబ్బులు అందించారు.గత ప్రభుత్వంలో మాదిరిగా పింఛన్ల కోసం నిరీక్షణ అవసరం లేదనీ 1వ తేదీ ఉదయం 6 గంటలకే పింఛన్లు అందిస్తామన్నారు. ప్రభుత్వ చొరవపై హర్షం వ్యక్తం చేశారు పింఛన్ దారులు .తల్లికి వందనం, మహాశక్తి పథకం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా మా ప్రభుత్వం అడుగులు వేస్తోందనీ ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి మహిళల స్పందన తెలియపరుస్తానన్నారు.



## అవ్వ తాతల ముఖాల్లో వెలుగు కనబడుతుంది

### పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట టౌన్ సూర్య వాస్తవం

రాజంపేట మండలం కూచువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వైబియన్ పల్లి రాజీవ్ నగర్ అహ్మద్ నగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ 4000 పెన్షన్ చేతిలోకి తీసుకున్న అవాతాతల ముఖాల్లో వెలుగు కనబడుతుందని వారన్నారు ఉదయాన్నే ఆరు గంటల నుండి ఇంటి దగ్గరికి వెళ్లి నిద్రలేపి అవాతాతలకు పెన్షన్ ఇవ్వడం వారి



ముఖాల్లో చిరునవ్వు చాలా సంతోషాన్ని ఇచ్చిందని లక్షల మందికి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు పెన్షన్లు ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి సామాజిక పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ఒక యజ్ఞం గా చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కూటమి నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మొల్లగూరి సుబ్రహ్మణ్యం ఉపసర్పంచ్ ముళ్లగోరి మల్లికార్జున మాజీ ఎంపీటీసీ కిష్టయ్య యువ నాయకులు బాసినేని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు..

## ఒకటవ తేది రాగానే పెన్షన్ డబ్బులు చేతికి ఇచ్చినప్పుడు , అవ్వా తాతల కళ్ళల్లో కనబడే ఆనందం వెల కట్టలేనిది

### మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి

రాజంపేట టౌన్ సూర్య వాస్తవం

మాజీ మునిసిపల్ చైర్మన్ మరియు టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుమల్లెల శ్రీవాణి ఆధ్వర్యంలో ఆగస్టు నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న డం జరిగింది బోయాపాలెం 1, బోయపాలెం2 , మహబూబ్ నగర్ లో ఇంటింటికీ వెళ్లి లబ్ధి దారులకు దగ్గరుండి పెన్షన్ల అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెల దాదాపు 2750 కోట్ల రూపాయలు పెన్షన్ల కోసం ఈ ప్రభుత్వం కేటాయిస్తోందని ఒక పక్క రాష్ట్రం లో సంపద లేకున్నా , సంపద సృష్టించే మార్గాలు తయారు చేస్తూనే మరో పక్క ఇచ్చిన మాటకి కట్టుబడి ఒకటవ తారీఖు రాగానే పెన్షన్ లు



అందించడమంటే మామూలు విషయం కాదని అది కేవలం ఒక్క విజనరీ చంద్ర బాబు నాయుడు వల్లనే అని తెలియచేశారు. పెన్షన్ డబ్బులు తీసుకునే ప్రతి ఒక్కరూ చంద్ర బాబు చల్లగా వుండాలని దీవించినప్పుడు చాలా సంతోషంగా వుంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు మల్లెల సురేంద్ర, వీఆర్వో విజయ్ కుమార్, సెక్రటరీ కవిత , ఆనంద్, గంగయ్య, కృష్ణ మూర్తి , బాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవ్వ తాతల మొహంలో సంతోషం నింపిన నారా చంద్రబాబు...

కడప సూర్య వాస్తవం ప్రతినిధి

వృద్ధులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేసిన వి ఎస్ అమీర్ బాబు.. ఈ కార్యక్రమంలో వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ



జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితానే నాలుగు వేల పింఛన్ ను ఇస్తానని మాట చెప్పి మాటకు కట్టుబడి పింఛన్ ఇవ్వడం జరిగినది. అవ్వ తాతలు అందరూ అత్యంత సంతోషంగా ఈ పింఛను కార్యక్రమాన్ని పండుగ కార్యక్రమంగా జరుపుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా అలాగే మహిళలకు తొందర్లోనే ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా అమీర్ బాబు తెలియజేయడం జరిగింది ... ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా దక్షిణామూర్తికి అభిషేక పూజాది కార్యక్రమాలు



ఐరాల సూర్య వాస్తవం: ఆగస్టు.

ఐరాల మండలం కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధాలయమైన మరగదాంబిక సమేత మణికంఠేశ్వర స్వామి ఆలయంలో వెలసిన దక్షిణామూర్తికి ఆలయ అర్చకులు శాస్త్రక్తంగా అభిషేకాలు గురువారం నిర్వహించారు. గురువారం సందర్భంగా దక్షిణామూర్తికి ఆలయ అర్చకులు క్షీరాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించి సుగంధ పుష్పాలతో అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర మంగళ హారతులు ఇచ్చి పూజలు ఘనంగా నిర్వహించారు.

# తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలంలో ఉన్న నక్కలదిన్నె వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు.చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వెదురూరు సచివాలయం, వెదురూరు గ్రామంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా



జరిపారని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఓబులేసు పేర్కొన్నారు. ప్రపంచతల్లి పాల వారోత్సవాల సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం, పాలు ఇచ్చే తల్లులందరికి మద్దతు ప్రకటిద్దాం, తల్లి పాలు ఇవ్వడం ఎంపిక కాదు, అది నిబద్ధత అని ఆయన తెలియజేశారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లిపాలు తాగించాలని డాక్టర్ గర్భిణీ మహిళలకు, బాలింతలకు తెలిపారు. తల్లి పాలు తెస్తుంది బిడ్డకు ఆరోగ్య వసంతం అని, ఒకే ఒక జీవనధారం, తల్లిపాలకు సరిరావు మరే ఇతర పాలు, కాబట్టి తల్లి పాలు ఆరు నెలలు తప్పకుండ తాగించాన్నారు.

బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు (ముర్రుపాలు )అమృతం లాంటివి అని, బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని బిడ్డను అనేక రోగాల నుండి సురక్షతంగా ఉంచుతుంది. తల్లి పాలు బిడ్డ శరీరానికే కాదు తన మెదడుకి కూడ పోషణ ఇస్తుందని, నవజాత శిశువు యొక్క మొదటి ఆహారమైన తల్లి పాలతో ఉన్న పోషక గుణాలు ఏ ఇతర పాలలో ఉండవన్నారు.మనమందరం కలిసి ప్రతి బిడ్డకు తల్లి పాలు అందాలనే ప్రతిజ్ఞ చేసి తల్లులు కాబోతున్న వారికి సహకరించాలని అన్నారు.

అనంతరం మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం, తల్లి పాలు శిశువును న్యూమోనియా మరియు ఆతిసారా వ్యాధివంటి ప్రమాద కరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని, పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో



సహాయపడుతుందని, అధిక రక్తపోటు,మధుమేహం,మరియు స్తులకాయం వచ్చేఅవకాశం తగ్గుతుందని, తల్లి పాలు ఇచ్చేవారిలో రొమ్ము, గర్భశయం మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందని, తల్లి బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతుందన్నారు. వెదురూరు గ్రామంలో మలేరియా రక్తపు నమూనాలు 15 మందికి చేసి మందులు అందజేశారని, అంటువ్యాధుల గురించి ప్రజలకు ,అవగాహన కల్పించారు.మండలంలోని ఖాదర్ పల్లె సచివాలయంలో డాక్టర్ శ్రీవాణి సంచార వాహనంలో వైద్య సేవలు అందించారు, గ్రామంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల గురించి గర్భిణీ మహిళలకు, బాలింతలకు వివరించారు. ఖాదర్ పల్లె లో డాక్టర్ వెంట సిహెచ్ఓ మహేదేవ్ యాదవ్, ఆశా నోడల్ పర్సన్ సుకన్య పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి,యంఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్,ఏయన్ యం సాలమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, వేదమణి, జ్యోతి, రామసుబ్బమ్మ, అంగన్వాడీ కార్యకర్త అమరావతి గ్రామ గర్భిణీ మహిళలు, బాలింతలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాబు చెప్పిందే చేస్తారు ..చేసేది చెప్తారు

### టీ తాగుతూ పేదల కష్టాలు వింటూ పెన్షన్ల పంపిణీ

### పలు కార్య క్రమాలలో పాల్గొన్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య సూర్య వాస్తవం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులను పెట్టుకొని ప్రతినెల వారికి ఒకటవ తేదీనే అందరికంటే ముందుగానే 7 గంటల లోపే పింఛన్లు అందేలా నువ్వు చర్యలు తీసుకుంటూ వృద్ధులకు గుతంతువులకు వికలాంగులకు తదితరులకు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరిగిందని.దీంతో ప్రతి అవ్వ తాత



ముఖాలలో చిరునవ్వు కనిపిస్తోందని. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిందే చేస్తారని చేసేదే చెప్తారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండ్లిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట టీ -కొట్టు నందు ఒక సామాన్య వ్యక్తి లా టీ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ముందుకు వెళ్లారు. ఉదయం 6 గంటల నుంచి రాయచోటి పట్టణంలోని వివిధ వార్డులలో మంత్రివర్యులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమకు ఇల్లు, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, మంత్రివర్యులను కోరగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే వెంటనే పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని మంత్రి వారికి తెలిపారు.

గతంలో ఎవరు చేయని విధంగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వయంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా రాయచోటి మండలంలోని పలు ప్రాంతాలలో ఆయన పలు



కార్యక్రమాలకు హాజరై అక్కడ నుంచి పలు వెనుతులను స్వీకరించారు అదేవిధంగా పలువురు మంత్రిని కలిసి ఆయా ప్రాంతాల్లోని వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్నటువంటి ఎలాంటి సమస్య అయినా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అర్జి దారులకు హామి ఇచ్చారు. అంతేకాకుండా రాయచూర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా రాయచోటిని రాష్ట్రంలోనే ఒక మంచి పర్యాటక ప్రాంతంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయచోటిని ముఖ్యమంత్రి వద్ద ఆదర్శ జిల్లాగా పేరు ఉండేలా సర్వ తీసుకుంటానన్నారు. ఎవరు బెంగ చందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నాము

### పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం :

రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును దానిని బిజెపి స్వాగతిస్తుందని అన్నారు. అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది. అలుపెరుగని పోరాటయోధుడు మంద కృష్ణ మాదిగ కి శుభాకాంక్షలు. వర్గీకరణకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఇచ్చిన మాట నిలబెట్టున్న ప్రధాని మోదీ కి ధన్యవాదాలు.మొత్తం ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై విచారణ చేయగా ఆరుగురు వర్గీకరణకు అనుకూలంగా ఉండటంతో ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది.

ఎస్సీ వర్గీకరణపై చారిత్రాత్మక తీర్పు.. సమర్థించిన సుప్రీంకోర్టు, వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు భారతీయ జనతా పార్టీ ఎస్సీ వర్గీకరణకు మేము కట్టుబడి ఉన్నామని చెప్పడం జరిగింది. ఈ తీర్పుతో నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు ఇచ్చిన హామీ కల సహకారం కానుంది.. అని అన్నారు.

అనంతరం మిఠాయిలు తినిపించుకొని ఒకరికొకరు ఆనందం



వ్యక్తపరచుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్ రైల్వే కోడూర్ అసెంబ్లీ కోకన్వీనర్ గాజుల శ్రీనివాసులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి నాయకులు రెడ్డయ్య లక్ష్మీనారాయణ జె చిన్నయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం :



రాష్ట్రంలో ఇసుక దొరక భవన నిర్మాణ కార్మిక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఉచిత ఇసుకను ప్రకటిస్తే భవన నిర్మాణ కార్మికులకు కూలీలందరికీ పుష్కలంగా పని దొరుకుతుందని వెంటనే ఉచిత ఇసుకను ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %డ% రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు బుధవారం నాడు రాష్ట్ర సచివాలయం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి విన్నవించారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి ఇన్ని ఏళు అయినా రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లె మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఇంకా అద్దె భవనంలో కొనసాగుతుందని ఆ కార్యాలయానికి సొంత భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు కి విన్నవించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు, రాజంపేట నియోజవర్గంలోని పెనగలూరు, ఓబులవారిపల్లె పుల్లంపేట, కోడూరు, చిట్వేలి, రాజంపేట, ఒంటిమిట్ట మండలాల్లో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సిఎం ని కోరగా దీనికి స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తప్పకుండా తాగునీటి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తామని, అదేవిధంగా సుండుపల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయానికి సొంత భవనం కోసం నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు బత్యాల విజయవాడ నుంచి మీడియాకు తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్., గనుల మరియు భూగర్భ వనరుల,అబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ని కూడా కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళాను., ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా వ్యాప్తంగా పెన్షన్ లబ్దిదారుల ఇళ్ల వద్ద జాతర నెలకొంది

### కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్ల

కడప సూర్య వాస్తవం ప్రతినిధి

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నగరంలోని 28వ డివిజన్లో మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపుల్లా ఆధ్వర్యంలో పిన్షన్ పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపుల్లా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన





హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కిందన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా పెన్షన్లలను 3వేల నుంచీ 4వేల రూపాయలకు పెంచడం హర్షనీయమన్నారు. పెన్షలను పంపిణి చేయడానికి లబ్దిదారుల ఇళ్ళ వద్దకు వెళుతుంటే సంతోషంగా స్వాగతం పలుకుతున్నరన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి అన్న క్యాంటిన్ లు ప్రారంభం కాబోతున్నాయాన్నారు. ఎంతో మంది నిరుపేదలు కడుపునిండా తినబోతున్నారాన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి పెద్దపిట వేసి, త్వరలోనే మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కకొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమ పథకాల సారధిగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు%దీ%. అబ్దుల్లా, సుబ్బరాయుడు ,కమల్ భాష, అల్లా బకాష్ ,జిమ్ భాష మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మైదుకూరు సూర్య వాస్తవం

సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మరియు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్




యాదవ్ ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ 4 వ వార్డు నందు పింఛన్ పంపిణీ సచివాలయ ఉద్యోగి బత్తల హర్షవర్ధన్ రాజు పింఛన్ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో 4 వ వార్డు తెలుగుదేశం యువ నాయకులు పోతురాజు రాము పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు ముడియం ప్రసాద్ మరియు శివకృష్ణ పుల్లయ్య యాదవ్, పాల్గొనడం జరిగినది.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం

### -ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరి ఓంకార్

దువ్వూరు, సూర్య వాస్తవం:

గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని గిరిజన నాయకుడు ఆంధ్రప్రదేశ్



ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు,తెలుగుదేశం నాయకులు బైరి ఓంకార్ పేర్కొన్నారు గురువారం వైయస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా దువ్వూరు మండలం నీలాపురం సుగాలితాండ గ్రామంలో పర్యటించి గిరిజనులను సందర్శించడం జరిగింది. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు .అదేవిధంగా స్థానిక గిరిజనుడైనటువంటి శ్రీరామ్ నాయక్ కు పుట్టుక నుండి తన చేతి వేళ్ళు లేకపోవడంతో తనకు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుంచి పెన్షన్ కూడా వచ్చేలా చూడమని అధికారులను కోరారు. గిరిజనుల సమస్యలపై సువాలితాండ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాసారి శ్రీనివాసులు, దువ్వూరు మండల అధ్యక్షులు కె. వెంకటసుబ్బయ్య, తండా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసానిస్తూ పింఛన్లు పంపిణీ

## సకాలంలో ఇంటి వద్దనే లబ్ధిదారులకు పింఛన్లు అందజేయాలి : కమిషనర్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి : ప్రజలకు భరోసానిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయాలని నగరపలక సమస్త కమిషనర్ నారపరెడ్డి మౌర్య ఆదేశించారు. గురువారం నగర పరిధిలోని ఇందిరానగర్, రాజీవ్ గాంధీ కాలనీ, ఎంఆర్ పల్లి, ఐస్ మహల్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉదయం 6 గంటలకే లబ్ధిదారులు ఇంటి వద్దకు చేరుకుని కమిషనర్ నారపరెడ్డి మౌర్య, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కలసి పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 24వ డివిజన్ ఇందిరానగర్లో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, బిజేపి నాయకులు వరప్రసాద్ సమక్షంలో ఫించన్ల పంపిణి చేశారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ఫించన్లకు ఒకటవ తేది తెల్లవారు జాము నుండే సచివాలయ సిబ్బంది ద్వారా అందరికి అందే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**పింఛన్ల పంపిణీలో భాగస్వాములవడం హర్షనీయం : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**



పింఛన్ల పంపిణీలో భాగస్వాములవ్వడం అతనియమని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు, మాట తప్పకుండా ప్రభుత్వ సామాజిక పింఛన్లు ఉదయం నుంచి సచివాలయ సిబ్బందితో లబ్ధిదారుల ఇళ్ళ వద్ద పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.
పేదల ముఖంలో నవ్వు చూడాలని, వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పెంచిన పింఛన్లను సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ప్రెసిడెంట్ మేడికుర్తి విశ్వనాథం, యూనిట్ ఇంచార్జి రాజారామ్, వార్డ్ అధ్యక్షులు ఆనంద్, శేషగిరి రావు, మహిళా నాయకులు రాణెమ్మ, లలితమ్మ, సరళ, అరుణ, ద్రాక్షయని కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓ వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 1500 రూపాయల జరిమానా

బంగారుపాళ్యం సూర్య వాస్తవం : బంగారుపాళ్యం మండలం వెలుతురు చేను పంచాయతీ సి జే ఎఫ్ ఎస్ కాలనీ కి చెందిన పి.గోవిందుడు (70) బంధువుల కుటుంబ కలహాల కారణంగా సమీప బంధువులైన చిన్నబ్బ, వరదయ్య, అలిమేలు ఈ



ముగ్గురిపై కక్ష పెంచుకొని మూడు సంవత్సరాల క్రితం నాటు తుపాకీతో కాల్చడంతో వీరి ముగ్గురికి తీవ్ర గాయాలై అప్పట్లో హాస్పిటల్ లో చేరి ఇతనిపై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం చిత్తూరు కోర్టు జడ్జి వెన్నెల, పిపి.స్వాతి రెడ్డి తీర్పు ప్రకారం గోవిందుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 1500 రూపాయల జరిమానా విధిస్తూ గోవిందుడిని సబ్ జైలుకు తరలించడమైనది. ఈ కేసును బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సురేంద్రబాబు సకాలంలో సాక్షులను వారి ద్వారా సక్రమంగా చెప్పించినందుకు బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ యు.లక్ష్మయ్య అభినందించారు.

# మద్యం కేసులో సీజ్ చేసిన కారు వేలం



బంగారుపాల్యం సూర్య వాస్తవం: బంగారుపాల్యం మండలం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం కేసులో పట్టుబడిన ఒక కారును 02 -08 -2024 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు,ఆసక్తి కలవారు తగు ప్రవేశ రుసుము చెల్లించి బహిరంగ వేలం పాటకు హాజరు కావచ్చునని సీఐ లక్ష్మయ్య తెలిపారు.

# పూతలపట్టు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ

బంగారుపాళ్యం సూర్య వాస్తవం: ఆగస్టు. బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి నందు గురువారం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పుట్టినరోజు సందర్భంగా



బంగారుపాళ్యం మండల మెకానిక్ యూనియన్ తరపున మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పాలు, పండ్లు, జ్యూస్ బాటిల్స్, సుమారు 60 మందికి పంపిణీ చేశారు.తమ నియోజకవర్గాన్ని అన్ని విధాల ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అభివృద్ధి చేస్తారని ఆకాంక్షిస్తూ.. మెకానిక్ యూనియన్ తరపున రోగులకు పండ్లు పాలు వీటిని పంపిణీ చేయడం ద్వారా తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెకానిక్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఇస్మాయిల్, అధ్యక్షులు పురుషోత్తం నాయుడు, ఉపాధ్యక్షులు జాకీర్, చిట్టి,మురుగ, బాల, సంతోష్, కార్యదర్శి కే. నజీర్, ఉప కార్యదర్శి సి. సతీష్, కార్యవర్గ సభ్యులు షమీవుల్లా, షౌకత్,గౌస్ బాషా, రబ్బాని, విజయ్,అస్లాం, దిలీప్, జఫర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపు విదేశీ విద్యపై అవగాహన సదస్సు

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
విదేశాల్లో విద్యను అభ్యసించడానికి అవసరమైన అన్ని సమాచారాలతో



పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆగస్టు 3న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ వ్యవస్థాపక సిఈఓ నరసింహ బందార్ల తెలిపారు. గురువారం ప్రెసక్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు రెండు సంవత్సరాల వ్యవధిలో 1200 మంది విద్యార్థులను విదేశాల్లో విద్య ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. విదేశాల్లో విద్య అంటే తల్లిదండ్రులకు విద్యార్థులకు అనేక సందేహాలు వస్తాయని, ఎంచుకున్న కోర్సు, దేశం, అక్కడి పరిస్థితులపై ఆందోళనలు వస్తాయన్నారు. ఇలాంటి సందేహాలను తమ ఐసిసి (ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్)లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఇంట్రిగేటెడ్ పోర్టల్ ద్వారా అవసరమైన సమాచారాన్ని పొందుపరచామన్నారు. ఆగస్టు 3న బస్టాండ్ సమీపంలో కేన్సిస్ హెూటల్లో గ్లోబల్ ఎడ్యూకేషనల్ ఫెయిర్-2024 నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఫెయిర్ సదస్సు కు సుమారు 100 విదేశీ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రతినిదులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వారు ఎంచుకున్న కోర్సుకు తగిన విశ్వవిద్యాలయం, అక్కడి భోధన, వాతావరణ పరిస్థితులు, ఆ ప్రాంత నేరాల నిష్పత్తిని తెలుపుతామన్నారు. దీన్ని బట్టి విద్యార్థి తాను ఎంపిక చేసుకున్న కోర్సుకు సరైన చోటును ఎంపిక చేసుకోగలుగుతారన్నారు. విదేశాల్లో విద్యకోసం నిర్వహించే ఈ ఫెయిర్ కు వచ్చి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐసిసి గ్లోబల్ హెడ్ సిరీష్ పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్టీఆర్ సామాజిక పింఛన్ పంపిణీ

## అర్ధరాత్రి నుంచే పింఛను పంపిణీకి సిద్ధమైన సచివాలయ ఉద్యోగులు

చిత్తూరు జిల్లా) ఆగస్టు 1 సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ను మొదటి రోజు అర్ధరాత్రి నుండే సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేశారు. తొలి రోజు రెండు లక్షల 70 వేల 177 మందికి సామాజిక పెన్షన్లు విడుదల కాగా అందులో 2,63,532



మందికి తొలిరోజే పంపిణీ చేశారు. మిగిలిన 6,645 మంది పింఛన్దారులకు రెండో రోజు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ను సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేయనున్నారు
జిల్లావ్యాప్తంగా సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు 97.54% పింఛన్ పంపిణీని వారు చేపట్టారు. యాదమరి 98.76%, చిత్తూరు మండలంలో 97.17%, పాలసముద్రం 97.14% గంగాధర నెల్లూరు 97.12 శాతం, రొంపిచర్ల 97.07%, చిత్తూరు మున్సిపాలిటీలో 98.56%, పలమనేరు మండలంలో 98.20%, పలమనేర్ మున్సిపాలిటీలో 97.96%, ఐరాల మండలంలో 98.09% పుంగనూరు మండలంలో 97.99 %, పుంగనూరు మున్సిపాలిటీలో 97.98% సోమల మండలంలో 97.96%, పులిచెర్ల మండలంలో 97.93%, నగరి మండలంలో 97.8% నగరి మున్సిపాలిటీలో 97.84% గుడిపల్లి మండలంలో 97.67,శాతం, శాంతిపురం మండలంలో 97.82 శాతం, రామకుప్పం మండలం లో 97.32, శాతం, కుప్పం మండలంలో మున్సిపాలిటీ తో కలిపి మొత్తం



97.02 శాతం, కార్వేటి నగరం మండలంలో 97.71 శాతం, సదుం 97.67% బంగారు పాల్యం 97.61% విజయపురం 97.55% శ్రీరంగరాజపురం 97.54%, వెదురుకుప్పం 97.50% శాతం, గంగవరం 97.48 శాతం పెనుమూరు 97.47%, పెద్దపంజాణి 97.46%, చౌడేపల్లి 9741% నింద్ర 97.33% తవణంపల్లి 97.29%, పూతలపట్టు 96.98 శాతం బైరెడ్డిపల్లి 96.85% వీకోట 96.39% పింఛన్లు పంపిణీ చేశారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నేతలు ఈ సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో హెూంగార్డుల సేవలు కీలకం

## క్రమశిక్షణతో విధులు నిర్వహించి మెరుగైన సేవలందించాలి

## పోలీసులకు దీటుగా విధులు చేపట్టి భాద్యతగా మెలగాలి : సౌత్ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి : పోలీసు శాఖలో హెూంగార్డులు సేవలు కీలకమని, విధులలో నైపుణ్యత పెంచుకోని, పోలీసులకు దీటుగా విధులు చేపట్టి బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని



రాయలసీమ రీజియన్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రాయలసీమ రీజియన్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ గురువారం జిల్లా హెూంగార్డ్స్ పరేడ్ ను తనిఖీ చేసి, దర్బార్ నిర్వహించి హెూంగార్డ్స్ సమస్యలను తెలుసుకుని జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ కమాండెంట్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరేడ్ అనంతరం హెూంగార్డులను ప్రోత్సహిస్తూ జిల్లాలో ఇటీవల కాలంలో పదోన్నతి పొందిన 73 మంది హెూంగార్డులకు హెూంగార్డ్ డిఎస్పి చిరంజీవి వితరణ చేసిన ఆర్టికల్స్ ను కమాండెంట్ మహేష్ కుమార్ హెూంగార్డులకు అందజేశారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సెంట్రల్ గవర్నమెంట్ ఇన్సూరెన్స్ లు పి.ఎం.జె.జె.బి.వై, పి.ఎం.ఎస్.బి.వై పాలసీలను ఎల్లప్పుడూ రెన్యువల్ చేసుకుంటూ ఉండాలని సూచించారు. దొరికే కొంత



సమయాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆరోగ్యకర జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు. అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం హెూంగార్డు సమస్యలను సాధకబాధకులను అడిగి తెలుసుకుని, పరిష్కరించ దగ్గ వాటిని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ డిఎస్పి చిరంజీవి, ఆర్ఐ పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
ఇటీవల నీట్ పరీక్ష పేపర్లో స్కాంకు పాల్పడి ఢిల్లీకి చేసిన కుట్ర దారులపై



కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆ సంఘం జాతీయ నాయకత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానిని మర్యాదపూర్వకంగా కలసి నీట్ యూజీ పరీక్ష, యుజిసి నెట్ వంటి పరీక్షలలో పరీక్ష పేపర్లను అక్రమ మార్గాల ద్వారా లీక్ చేసిన లీకేజీ దారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షకు ముందుగానే పరీక్ష పేపర్లను లీక్ చేయడం ద్వారా కొన్ని లక్షల మంది కష్టపడి చదివిన విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. దీని ద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక శోభకు గురవుతారన్నారు. కావున అనైతిక మార్గాల ద్వారా అవినీతి పాల్పడి పరీక్ష పేపర్లను లీకు చేసిన ముఠాలను, వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని, సమాజం నుంచి వారిని బహిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. అలాగే దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలో ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉన్నత విద్యాసంస్థలలో మౌలిక వసతులు రూపకల్పనకు ప్రయోగశాలల ఆధునీకరణకు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కొరకు బడ్జెట్లో ప్రత్యేక మైనటువంటి నిధులను కేటాయించాలన్నారు. పరిశోధనలు చేస్తున్న విద్యార్థులందరికీ స్కాలర్షిప్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి కోరారు.
వీటిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర విద్యా శాఖ మంత్రి పరీక్ష పేపర్ల లీక్ దారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టమని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థల ద్వారా నిందితులను గుర్తించి తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యాసంస్థలు పరిష్కారానికి తగినంత బడ్జెట్ కేటాయించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ జే పీ సింఘాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివానంద షిండేకర్, జాతీయ సంఘటన కార్యదర్శి మహేంద్ర కపూర్, జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి డాక్టర్ నారాయణ లాల్ గుప్తా, డాక్టర్ ప్రగ్నేష్ ష, డాక్టర్ గీతా బట్ పాల్గొన్నారు.

# ఘంటసాలకు నివాళి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మధుర గాయకులు ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ప్రతి నెల ఒకటిన ఘంటసాలపై మిక్కిలి మక్కువతో ఆయన విగ్రహానికి




పాలాభిషేకం చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా గురువారం భవాని నగర్ కూడలిలోని ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహాన్ని మంచి నీటితో శుభ్రపరచి, పుష్పాలతో అలంకరించి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రమణ్యం, భాస్కర్, కృష్ణమూర్తి, టీచర్ తిరుమలయ్య, టి.సుబ్రమణ్యం రెడ్డి, చెంగల్ రావు, ఆది స్వామి, చంద్ర శేఖర్ రెడ్డి, కప్ప పద్మనాభం పాల్గొన్నారు.

# మాణిక్యాలరావు కు ఘన నివాళి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
బిజెపి మాజీ నేత, మాజీ దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు నాలుగో వర్ధంతిని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు



గురువారం గోవిందరాజు స్వామి దక్షిణ మాడవీధి లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పైడికొండల మాణిక్యాలరావు రాష్ట్రంలో బిజెపి పార్టీ ఉన్నతకి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా దేవాదాయ శాఖ మంత్రిగా అనేక ఆలయాల జీర్ణోద్ధారణకు కృషి చేశారని, ధూప దీప నైవేద్యాలకు నోచుకోలేని ఆలయాలను గుర్తించి వాటికి నిధులను మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, మల్లారపు రవి ప్రసాద్, టీ.సుబ్రహ్మణ్యం రెడ్డి, జయంత్ కుమార్, రామిరెడ్డి, మురళి, పనిభూషణ రెడ్డి, చంగల్ రాయులు, దీపక్, లక్ష్మయ్య బాబు పాల్గొన్నారు.

# భరోసా పెన్షన్‌లు పంపిణీ

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి
ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను గురువారం రెండవ డివిజన్లో టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉదయం 5 గంటలకే వారి ఇంటి వద్దకు చేరుకొని సచివాలయ సిబ్బందితో అందజేశామని తెలిపారు. ప్రభుత్వఖజానాకు భారమైన లబ్ధిదారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నది ఒక్క కూటమి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి స్కావెంజర్ కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పెన్షన్లను పంపిణీ చేశారు, అలాగే చెన్నారెడ్డి కాలనీలో లబ్ధిదారులకు పెంచిన పింఛన్లను అందజేశారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక్కరోజులో పూర్తి చేశారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ కార్యాలయ కార్యదర్శి, చేజర్ల మనోహర్ ఆచారి, జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ చింతచంగయ్య రెండవ వార్డు పార్టీముఖ్యనాయకులు రామాయాదవ్, శాంతి, పెంచులయ్య, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.





# సీఎం రేవంత్‌తో భరత్ భూషణ్ భేటీ

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భరత భూషణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు సినీ ఇండస్ట్రీలో సమస్యలు, గద్దర్ అవార్డ్స్ గురించి చర్చించారు. రెండ్రోజుల క్రితం ఓ వేదికపై సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పరిశ్రమ, గద్దర్ అవార్డ్స్ ప్రతిపాదనను పట్టించుకోకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడు భరత భూషణ్ ఆయన్ను కలిశారు. ఆయన మాట్లాడుతూ 'బిజీ షెడ్యూల్‌లోనూ సీఎంగారు కలిసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఇండస్ట్రీలో ఉన్న సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నుంచి ఎప్పుడు సహాయం అందుతుందని సీఎం చెప్పడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఛాంబర్ అధ్యక్షుడిగా ఎన్నికైన భరత్ భూషణ్‌కు అభినందనలు. అమెరికా పర్యటన తర్వాత తెలుగు సినీ ఇండస్ట్రీతో మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తాం. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.



## వచ్చే నెల పట్టాలకెక్కనున్న ఎన్టీఆర్ సినిమా

స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్నట్లు ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటినుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీ షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. మొదటి షెడ్యూల్ ఎన్టీఆర్ లేకుండానే ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇది పూర్తికాగానే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లో ఆయన జాయిన్ కానున్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది.కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'దేవర' సినిమా నుంచి రెండోపాట త్వరలోనే విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత నాగవంశీ పెట్టిన పోస్ట్ ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ పెచ్చింది. 'అరవింద సమేత'లో ఎన్టీఆర్ పోస్టర్‌ను షేర్ చేసిన నాగవంశీ.. 'ఎన్టీఆర్‌ను ఇలా క్యూట్‌గా చూసి ఆరు సంవత్సరాలు అయింది. మళ్లీ ఇలా నవ్వుతూ రొమాన్స్ చేయడం చూస్తారు ఈసారి. మనకి అది సరిపోతుంది కదా' అని రాసుకొచ్చారు. దీంతో 'దేవర' నుంచి రొమాంటిక్ సాంగ్ రానుందేమోనని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. సముద్రతీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా 'దేవర' తెరకెక్కుతోంది. తొలి భాగం సెప్టెంబరు 27న విడుదల కానుంది. జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందులో ఆమె లుక్‌ను విడుదల చేయగా.. దానికి మంచి స్పందన వచ్చింది. ఇందులో ప్రతినాయకుడి పాత్రలో సైఫ్ అలీఖాన్, కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు.

## 35 - చిన్న కథ కాదు'..గ్లింప్స్ రిలీజ్

నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35 – చిన్న కథ కాదు'. రానా దగ్గుబాటి సమర్పణలో సృజన్ యరబోలు, సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి మొండి గురువు ఓ. చాణక్య వర్మకి సంబంధించిన 35 సెకెన్ల గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో నటుడు ప్రియదర్శి ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. గణిత ఉపాధ్యాయుడి పాత్రలో దర్శి కనిపిస్తున్న వీడియో ఆకట్టుకుంటోంది. ఆయన మొండితనం, క్రమ శిక్షణలో చూపెట్టే నేర్పరితనం ఈ గ్లింప్స్‌లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి.

తిరుపతి నేపథ్యంలో జరిగే ఈ కథలో నివేదా థామస్ తల్లి పాత్ర పోషించారు. పరీక్షల్లో కనీసం పాస్ మార్కులు రానందుకు తండ్రి మందలించగా..కొడుకు అలిగి ఇంటి నుంచి వెళ్లిపోవడం.. అతడి కోసం తల్లి ఆరాటపడడం తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది. ఇదివరకే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్ ప్రేక్షకుల హృదయాలను హత్తుకునేలా చేసింది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆగస్ట్ 15న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.




## సీతకు ప్రముఖుల బర్త్‌డే విషెస్

సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది మృణాల్ ఠాకూర్.ఈ చిత్రంతో ఇతర భాషల్లోనూ మంచి గుర్తింపును అందుకుంది. హను రాఘవపూడి తెరకెక్కించిన ఈ మూవీలో మృణాల్ తనలోని హావాభావాలకు తిరుగేలేదు.తనలోని అందానికి కొదువులేదు.ఇక నటనలో నిజాయితీకి తగ్గేదేలేదు.ఇది మృణాల్ ఏర్పరుచుకున్న సిగ్నేచర్. ఆగస్ట్ 1న తన పుట్టిన రోజున సందర్భంగా పలు సినీ ప్రముఖుల నుండి విషెష్ అందుతున్నాయి. ఈ అమ్మడు తెలుగులో ఎన్ని సినిమాల్లో నటించిన సీతా రామం తర్వాతే ఏదైనా అనేలా సినీ అభిమానుల్లో ఓ మార్క్ క్రియేట్ చేసింది. ఎంతలా అంటే ఈ సినిమాలో దుల్కర్ చెప్పే డైలాగ్ ఉంటుంది చూశారా..' కురుక్షేత్రంలో రావణ సంహారం..యుద్ధపు వెలుగులో సీతా స్వయంవరం అంటూ పలికిన డైలాగ్స్..ఎంతో అర్థాన్ని తెలియాజేశాయి. ఈ మూవీలో లెటర్స్ తో.. సీత, రాముడి డైలాగ్స్ మెస్మరైజ్ చేస్తూ..ఒక్కసారిగా క్లైమాక్స్ తో అందరికి కళ్ళలో కంటనీరు వచ్చేలా దుల్కర్, మృణాల్ నటించారు .దీంతో మృణాల్ టాలీవుడ్ లో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ మూవీలో లెఫ్టినెంట్ రామ్‌గా దుల్కర్ నటించగా.. సీతగా, నూర్జహాన్ గా మృణాళ్ సహజన నటనను కనబరిచింది. ఈ మూవీని థియేటర్లో చూసిన ఆడియన్స్ ప్రతి ఒక్కరిని కదిలించింది. సీతగా తాను నటించిన పాత్ర అందరి గుండెలను హత్తుకుంది. అందుకే సీతగా నటించిన మృణాల్ స్థానం తెలుగు ఆడియన్స్ మనసుల్లో ఎప్పటికీ పదిలం. ఇక మృణాల్ ఠాకూర్ సినిమాల విషయానికి వస్తే..స్టార్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఆమె ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు.



## ప్రతిభ నిరూపించుకునే పాత్ర అది: మేఘా ఆకాశ్

విజయ్ ఆంటోనీ హీరోగా విజయ్ మిల్టన్ దర్శకత్వం వహించిన 'మళై పిడిక్కాద మనిదన్' (తెలుగులో తుఫాన్) చిత్రంలో తన పాత్ర అద్భుతంగా ఉంటుందని, ఇది తన సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని ఆ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన మేఘా ఆకాష్ అభిప్రాయపడింది. ఈ సినిమాలో తన పాత్ర గురించి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'సాధారణంగా విజయ్ మిల్టన్ రూపొందించే సినిమాల్లో హీరోయిన్ పాత్ర ఎంతో బలంగా ఉంటుంది. ఈ సినిమాకు నన్ను సంప్రదించకముందే, స్టోరీ వినకముందే నా మనసులో ఒక బలమైన ముద్ర పడింది.





# ఆ క్షణంలో నా గుండె బద్దలైంది: ధోనీ

భారత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర విషయాలు తెలిపాడు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ అభిమానులతో కలిసి ముచ్చటించాడు. ఈ క్రమంలో వాళ్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాడు. తన కెరీర్‌లో అత్యంత ఎక్కువగా బాధపెట్టిన క్షణాలు గురించి వివరించాడు. 2019 వన్డే వరల్డ్ కప్ సెమీస్‌లో భారత్ ఓటమిపాలైన క్షణంలో తన గుండె బద్దలైందని ధోనీ పేర్కొన్నాడు. ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టిందని తెలిపాడు. అదే చివరి వరల్డ్ కప్ అని తనకి ముందు తెలుసని కానీ, అదే చివరి మ్యాచ్ అవుతుందని ఊహించలేదని అన్నాడు. ధోనీ 2019 జులై 9న భారత్ తరఫున చివరి మ్యాచ్ ఆడాడు. కానీ 2020 ఆగష్టు 15న అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. "2019 వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమి చాలా బాధాకరం. అదే నా చివరి వరల్డ్ కప్ అని తెలుసు. కాబట్టి విజయంతో ముగిస్తే ఎంతో బాగుండేది. అది గుండె బద్దలైన క్షణం. కాన్నీ ఆ ఫలితాన్నిఅంగీకరించి, ముందుకు సాగాలి. దానికి కొంత సమయం పడుతుంది. వరల్డ్ కప్ తర్వాత నేను అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. కాబట్టి నాకు చాలా సమయం లభించింది (నవ్వుతూ). అయితే ఆ ఓటమి హృదయ విదారకంగా ఉంది. దాని నుంచి కోలుకోవడానికి అత్యుత్తమంగా ప్రయత్నించాలి. కానీ దాన్ని చేయలేకపోయా" అని ధోనీ అన్నాడు. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. అయితే చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ధోనీ వచ్చే సీజన్ ఆడుతాడా? లేదా? అనే విషయంపై స్పష్టత లేదు. మరికొన్ని నెలల్లో ఐపీఎల్ మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ధోనీని సీఎస్కే రిటైన్ చేసుకుంటుందా లేదా అనేది కూడా ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ రిటైర్మెంట్ గురించి ధోనీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

## ప్రిక్వార్టర్స్‌లోనే నిఖత్ జరీన్ ఇంటికి!

పారిస్ ఒలింపిక్స్- 2024లో పతక లక్ష్యంగా భారీ అంచనాల మధ్య అడుగుపెట్టిన భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ నిరాశపరిచింది. మహిళల 50 కేజీల విభాగంలో ప్రీక్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. టాప్ సీడ్ చైనా బాక్సర్ వు యుతో గురువారం జరిగిన రౌండ్ ఆఫ్ 16 బౌట్‌లో నిఖత్ 0-5తో ఓటమిపాలైంది. ఇక బాక్సింగ్‌లో పతక ఆశలు లవ్లీనా, నిశాంత్‌పైనే ఉన్నాయి. ఆది నుంచి ప్రత్యర్థి వుయు విరుచుపడటంతో తెలంగాణ బిడ్డ ప్రతిఘటించలేకపోయింది. తొలి రౌండ్ ముగిసేసరికి 1-4తో నిలిచింది. రెండో రౌండ్‌లో కాస్త దూకుడు పెంచి న్యాయమూర్తుల తీర్పును 2-3గా మార్చుకుంది. అయితే మూడో రౌండ్‌లో మరింత దూకుడగా ప్రత్యర్థిపై చెలరేగింది. ఈ క్రమంలో రెఫరీ నుంచి హెచ్చరిక కూడా ఎదుర్కొంది. కాగా, అంతిమంగా చైనా బాక్సర్ వుయు విజేతగా నిలిచింది. తొలి బౌట్‌లో జర్మనీ బాక్సర్‌ను చిత్తు చేసిన నిఖత్.. ముందు నుంచి భయపడినట్లుగానే ప్రిక్వార్టర్స్‌లో చైనా ప్లేయర్ చేతిలో కంగుతింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే తమ కూతురు తప్పక పతకం సాధిస్తుందని ఇటీవల నిఖత్ జరీన్ తండ్రి జమీల్ అహ్మద్.. 'వన్ ఇండియా', 'మైకేల్'తో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక ఈ విశ్వక్రీడల్లో బాక్సింగ్‌లో లోవ్లీనా, నిశాంత్ పోరాటమే మిగిలి ఉంది. క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరిన వీరిద్దరి మ్యాచ్‌లు ఆగష్టు 4న ఉన్నాయి. అయితే ఇవాళ భారత్ ఖాతాలో మరో పతకం చేరింది.




## శత్రు దేశాలను కలిపిన ఒలింపింక్స్

ఆ రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులున్నాయి.ఒక దేశాధ్యక్షుడు ప్రపంచాన్నే గడగడలాడిస్తాడనే పేరుంది.ఎవరైతే నాకేంటి అనే స్థాయిలో ఆ దేశాధ్యక్షుడి వ్యవహార శైలి ఉంటుంది. అగ్రరాజ్యం అమెరికానే తన ఆలోచనలు, నిర్ణయాలతో వణికించిన నియంత. ఇప్పటికే ఎవరో మీకు అర్థమై ఉంటుంది. అవును మీరు ఊహించింది నిజమే. ఆ నియంతే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్. దక్షిణ కొరియా సరిహద్దు నుంచి ఉత్తరకొరియా సరిహద్దులోకి ఒక చీమ వచ్చిన అత్యంత పాశవికంగా వ్యవహరిస్తారు కిమ్ జాంగ్ ఉన్. అలాంటిది రెండు దేశాలకు చెందిన వ్యక్తులు ఒకే వేదికపై నిల్చొని సెల్ఫీలు దిగారు.. ఇంతకీ వారెవరు ఆ స్టోరీ ఏంటి..? ఉత్తరకొరియా- దక్షిణ కొరియా దేశాలకు చెందిన క్రీడాకారులు ఒకే వేదికపై సెల్ఫీలు తీసుకుంటూ కనిపించారు. ఇందుకు వేదికగా నిలిచింది పారిస్ ఒలింపిక్స్. వాస్తవానికి ఇరు దేశాల మధ్య వైరం ఉన్నప్పటికీ అది క్రీడల్లో మాత్రం కనిపించకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. పారిస్ ఒలింపిక్స్ టేబుల్ టెన్నిస్ మ్యాచ్ సందర్భంగా ఈ అరుదైన సన్నివేశం కనిపించింది. ఉత్తర దక్షిణ కొరియా ఆటగాళ్లు ఒకరినొకరు పలకరించుకోవడం, షేక్ హ్యాండ్స్ ఇచ్చుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. ఈ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సౌత్ పారిస్ అరీనాలో జరిగిన టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో విజయం సాధించిన ఇరు జట్లు మెడల్స్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియా ఆటగాడు లిమ్ జాంగ్ హూన్ వెంటనే తన సెల్‌ఫోన్ తీసి గ్రూప్ సెల్ఫీ తీశాడు. ఇదే సమయంలో గోల్డ్ మెడల్ అందుకున్న చైనా ఆటగాళ్లు వాంగ్ చూకిన్ మరియు సన్ యింగ్షాలు కూడా జాయిన్ అయ్యారు.ఈ వీడియో వెంటనే ఒలింపిక్స్ కొరియన్ అధికారిక సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేయడం జరిగింది. దీంతో ఇది ఒక సెన్సేషన్‌గా మారింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఉత్తరకొరియాకు చెందిన కిమ్ కుమ్-యాంగ్, రిజాంగ్ - సిక్ ద్వయం విజయాన్ని ఒక వేడుకగా జరుపుకున్నారు. 16వ సీడ్ వెండి పతకాన్ని సాధించారు. అంతకుముందు అగ్రశ్రేణి జట్లు అయిన జపాన్ హాంకాంగ్‌లను ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది ఉత్తర కొరియా. ఫైనల్స్‌లో చైనా పై పరాజయం చవిచూసింది.రియో 2016 ఒలింపిక్స్ తర్వాత తొలిసారిగా ఉత్తర కొరియా దేశం ఒలింపిక్స్‌లో పాల్గొంటోంది.ఇదిలా ఉంటే దక్షిణ కొరియా చివరిసారిగా టేబుల్ టెన్నిస్‌లో 2012 లండన్ ఒలింపిక్స్‌లో పతకం సాధించింది.ఇక పారిస్ ఒలింపిక్స్ 2024లో టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పతకాలు సాధించిన ఉత్తరకొరియా, దక్షిణకొరియా, చైనా ఆటగాళ్లు పోడియం పై సెల్ఫీలు దిగడాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయి. దేశాల మధ్య శతృత్వం ఉన్నప్పటికీ దేశాలను ఏకం చేయగల సత్తా ఒక్క క్రీడలకు మాత్రమే ఉందని ఇది మరోసారి నిరూపితమైందని చాలామంది కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి పారిస్ ఒలింపిక్స్ రెండు శతృదేశాలను ఏకం చేశాయి. అయితే ఇది వైరి నుంచి స్నేహం వైపు మరులుతుందా లేదా అనేది కాలమే నిర్ణయించాల్సి ఉంటుంది.

# గురి తప్పలేదు..

### షూటింగ్‌లో కాంస్యాన్ని ముద్దాడిన స్వప్నిల్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు మూడో పతకం లభించింది. గురువారం (ఆగస్టు 01) జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3వ రౌండ్‌లో స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు . 8 మందితో జరిగిన ఫైనల్ రౌండ్‌లో భారత షూటర్ మొత్తం 451.4 పాయింట్లు సాధించి మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తద్వారా ఈ ఒలింపిక్స్ లో భారత్‌కు మూడో కాంస్య పతకాన్ని సాధించిపెట్టాడు. చైనాకు చెందిన లియు యుకున్ 463.6 పాయింట్లతో బంగారు పతకాన్ని గెలుచుకోగా, ఉక్రెయిన్‌కు చెందిన సెర్హి కులిష్ 461.3 పాయింట్లతో రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఈవెంట్ లో




7వ స్థానంతో ఫైనల్స్‌లోకి ప్రవేశించిన స్వప్నిల్ కుసాలే చివరి రౌండ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. చెక్ రిపబ్లిక్ షూటర్ జిరి ప్రెవ్రత్ స్కీ (440.7 పాయింట్లు)ను వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకున్నాడు. భారత షూటర్ మొత్తం 451.4 పాయింట్లు సేకరించి తన తొలి ఒలింపిక్స్ పతకాన్ని సాధించగలిగాడు. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మహిళా షూటర్ మను భాకర్ భారత్‌కు తొలి కాంస్య పతకాన్ని అందించింది. ఆ తర్వాత మిక్స్‌డ్ 10మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మను భాకర్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఇప్పుడు 50 మీటర్ల రైఫిల్ 3 రౌండ్ ఈవెంట్‌లో షూటర్ స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.

గతంలో స్వప్నిల్ విజయాలు..

ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, కైరో (2022) – 4వ స్థానం.
ఆసియా క్రీడలు (2022) – బంగారు పతకం
ప్రపంచ కప్, బాకు (2023) – మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం
ప్రపంచ కప్, బాకు (2023) వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లలో రెండు రజత పతకాలు.
ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, కైరో (2022) – జట్టు పోటీల్లో కాంస్య పతకం.
ప్రపంచ కప్, న్యూఢిల్లీ (2021) – టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం.

## క్యాన్సర్‌తో పోరాడి ఓడిన భారత మాజీ క్రికెటర్ అన్షుమాన్ గైక్వాడ్

భారత మాజీ క్రికెటర్, హెడ్ కోచ్ అన్షుమాన్ గైక్వాడ్ (71) కన్నుమూశారు. చాలాకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన బుధవారం తుదిశ్వాస విడిచారు. గైక్వాడ్ స్వస్థలం ముంబై. క్యాన్సర్ కు లండన్‌లోని కింగ్స్ కాలేజ్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకున్న అన్షుమాన్ ఇటీవలే భారత దేశానికి తిరిగి వచ్చారు. అయితే గైక్వాడ్ వడోదరలో క్యాన్సర్ చికిత్స



పొందుతున్న సమయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఆదుకోవాలంటూ బీసీసీఐకి సూచించారు. వెంటనే స్పందించిన బీసీసీఐ అధికారులకు బోర్డు కార్యదర్శి జై షా గైక్వాడ్ వైద్య ఖర్చుల కోసం సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ లోపే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు. అన్షుమాన్ గైక్వాడ్ మృతికి ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. క్రికెట్‌కు ఆయన చేసిన సేవ.. కృషి ఎన్నడూ గుర్తిండి పోతుందని చెప్పారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).

# పేదల పెన్నిధి సీఎం చంద్రబాబు

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

**-టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు**



**నార్పల సూర్య వాస్తవం:**పేదల కష్టాలను గుర్తించి వారి ఆర్థిక స్థితగతులను మెరుగుపరచడానికి పింఛన్లను మొత్తం పెంచి సీఎం చంద్రబాబు పాలన పేదల పెన్నిధిగా మారారని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయిడు కొనియాడారు. శింగనమల నియోజకవర్గం లోని నార్పల మండలం నడిమి దొడ్డి ,శింగనమల మండలం బండమీదపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే సుడిగాలిలా ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు,ముంటి మడుగు కేశవరెడ్డి,టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్,జిల్లా టిడిపి నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి చెప్పిన అబద్ధపు హామీలను అవ్వ తాతలకు చెప్పిన మూడు వేల పెన్షన్ ని లాగి లాగి అవ్వ తాతల జీవితాలతో చెలగాటం ఆడరన్నారు. రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు ఎంతగానో భరోసా ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజల సైతం, అవ్వ తాతల సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా వెళ్లి ప్రజలకు అవతాతలకు అందజేయడం చాలా శుభసూచికమన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు తమకు పెన్షన్ 3000 నుండి 6000 వరకు దివ్యాంగులకైనా మంచానికి పరిమితమైన వారికి 5000 నుండి 15వేలకు పెంచినందుకు వారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. బండమీద పల్లి గ్రామంలో రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ తాగడానికి నీళ్లు లేవని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గత ప్రభుత్వం పైపులను మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు. గ్రామస్తులకు తాత్కాలికంగా పైపులైన్ వేయించే బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.నడిమి దొడ్డి,బండమీద పల్లి గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందించాలని అధికారులకు సూచించారు.రేపటి నుంచి ఇక్కడ పైపులైనులు పనులు ప్రారంభించాలని ట్యాంకర్లు రూపంలో నీళ్ల అందించే విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు. అధికారులు కూడా స్వేచ్ఛగా పని చేస్తున్నందుకు వారు కూడా హర్షం వ్యక్తం చేసారు.ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, పర్వతనేని శ్రీధర్ బాబు,నియోజకవర్గం ప్రత్యేక అధికారి కె ఎల్ ప్రభాకరరావు,మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి,ఎంపిడిఓ రాముడు టిడిపి నాయకులు ఆకుల ఆంజనేయులు,మాజీ ఎంపిపి అరుణ,ఆకుల బాబు,కిషోర్,అనిల్,తేజ, తిప్పన్న,నాగార్జున,సర్పంచ్ నాగన్న,పంచాయితీ కార్యదర్శి లక్ష్మీదేవి,బొగ్గు నల్లప్ప,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి అవకాశాలకు కొదవలేదు

**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**-జేసీ అదితి సింగ్ తో కలిసి కొప్పర్తిలో ఏపీఐఐసి మెగా ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన**



**కడప బ్యూరో సూర్యవాస్తవం:**కొప్పర్తి పారిశ్రామిక వాడలో నూతన పరిశ్రమల ఆవిర్భావంతో పాటు ఉత్పత్తులు కూడా ప్రారంభం అయ్యాయని జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదవ లేదని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కొప్పర్తి లోని 540 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్ లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ను జిల్లా కలెక్టర్ జేసీ అదితి సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఎంసిలో రెండు లక్షల చదరపు అడుగుల్లో ఏపీఐఐసి వారు నిర్మించిన షెడ్లలో "అల్ డిక్సన్ కంపెనీ" సిసి ఫ్లస్ సంస్థ నిర్వహణలో సీసీ కెమెరాలు, ఇతర ఏఐ, సైబర్ సెక్యూరిటీ సిస్టమ్స్ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. సీసీ కెమెరాల నాణ్యతతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను వారు యజమాన్యంను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయాలకు సంబందించి ఎలాంటి అవసరాలు వున్నా తమకు తెలియజేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగానే కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయని దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నాయని భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జేసీలు అల్ డిక్సన్ ఆవరణలో.. పచ్చదనం - పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ నినాద స్ఫూర్తితో మొక్కలను నాటారు. అనంతరం వారు ఈఎంసి క్లస్టర్ లోని అన్ని ప్రాంతాల్లో కలియతిరిగి అక్కడ జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే అధునాతన సదుపాయాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ ను కలెక్టర్, జేసీలు పరిశీలించి అక్కడ వాతావరణం, జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో వెంకటపతి, ఏపి ఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ ఉదయ్ కుమార్, ఇండస్ట్రియల్ జీఎం జయలక్ష్మి, అల్ డిక్సన్ జీఎం రాజీవ్ పైన్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగల్లు ప్రాజెక్టు నుంచి ప్రత్యేక కాలువల ద్వారా సాగునీరు అందిస్తాం





లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం: వెలుగల్లు ప్రాజెక్టు నుంచి ప్రత్యేక కాలువలు ఏర్పాటు చేసి లక్కిరెడ్డిపల్లి మండలానికి సాగునీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని, రెండు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్ర రవాణా, క్రీడల యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని యనమల వాండ్లపల్లి ,అనంతపురం ఈడిగపల్లె, వడ్డేపల్లి, జి.జి రాచపల్లి, లక్కిరెడ్డిపల్లి గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరించి అన్ని విధాల ఆదుకుంటానని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ప్రతి గ్రామంలోనూ మహిళలు కర్పూర హారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ వడ్డేపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటానని వచ్చే ఐదు సంవత్సరాలలో రాయచోటి అన్నమయ్య జిల్లాకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. మండలంలో 16 గ్రామపంచాయతీలలో కొత్తగా బోర్లు వేసి తాగునీరు సమస్యలేకుండా చూస్తామన్నారు.అలాగే ప్రతి పల్లెకు తారు రోడ్లు ఏర్పాటు చేసి బస్సు అవసరమైన గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. యువతను ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలు కల్పించడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొన్ని ప్రాంతాల్లో సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేసి వ్యవసాయ రంగం అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఆయన అన్నారు.గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు పెంపకం, పనులు కల్పించడం తదితర కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రతినెల 1వ తేదీన పెన్షన్ల పంపిణీ పండుగ జరుపుకుంటామని ప్రతి నిరుపేదకు పక్కా గృహాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అడుగడుగునా ప్రజలు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జోనల్ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి ,టిడిపి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సంఘం ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, ఆరిపుల్ల, జయచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, సిఐ జీవన్ గంగనాద బాబు ఎస్సై విష్ణువర్ధన్, పోలీసులు, తాసిల్దార్ రెడ్డన్న, చెల్లు శ్రీనివాసులు, దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు, కావలి ఆంజనేయులు, అన్ని శాఖల అధికారులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## నేడు డా.గజల్ శ్రీనివాస్ తిరుపతి రాక



**తిరుపతి, సూర్య వాస్తవం:**ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు, సేవ్ టెంపుల్స్ భారత్ వ్యవస్థాపకులు ప్రఖ్యాత గజల్ గాయకులు డా. గజల్ శ్రీనివాస్ 2 ఆగస్ట్ 2024 మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ చిన్మయా మిషన్, కడప ఆశ్రమానికి వస్తున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి మనోజ్ కమల్ తెలిపారు. శ్రీశ్రీ తుర్యా నంద స్వామి వారిని దర్శించి వారితో శ్రీమద్భగవద్గీత ప్రాజెక్ట్ పై చర్చించి తిరుమలకు మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరుతారు. 3 ఆగస్ట్ 2024 న తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తరువాత హైదరాబాద్‌కు అదే రోజు చేరుకుంటారన్నారు.

## సిపిఐ నుంచి బిజెపిలోకి భారీ చేరికలు



**ఉరవకొండ (సూర్య వాస్తవం):**నరేంద్రమోదీ పరిపాలనకు ఆకర్షితులై బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు కురుగుంట మనోహర్ ఆద్వర్యంలో దాదాపు 200 మంది పైగా సీపీఐ నుంచి బిజెపి లోకి చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు వంశీ కృష్ణ పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్ పాల్గొనీ వారందరినీ పార్టీలోకి కండువా కప్పి స్వాగతించారు.ఈ కార్యక్రమంలో బిజెవైయం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్, బిజెవైయం రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, రాయలసీమ జోనల్ ఇంచార్జీ తోట సూర్య ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరీష్ రెడ్డి,జిల్లా బిజెపి కార్యదర్శి కొనకొండ్ల వెంకటేష్,ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్ రాజేష్,జిల్లా బిజెవైయం ప్రధాన కార్యదర్శులు సాయినాథ్ రెడ్డి, బాలకృష్ణ, సత్య సాయి జిల్లా కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప యాదవ్, ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ ఇతర జిల్లా బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పుణ్యం చంద్రబాబుదే

**-ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**నార్పల సూర్య వాస్తవం:** ఆనాడు చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చట్టం స్వీకారం చుట్టారు... నేడు తీర్పు వచ్చే సమయం లో ముఖ్యమంత్రి హోదాలో ఉండగానే మాకు వర్గీకరణ జరిగిందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేయకపోతే వేలాది మందికి ఉద్యోగాలు వచ్చేవి కావన్నారు.ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు.సుప్రీం కోర్టు తీర్పుతో మాదిగల చిరకాల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించటం చరిత్రలో నిలిచిపోతుందని కొనయాడారు. ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు ఎప్పుడూ సానుకూలంగానే వ్యవహరించారన్నారు. దళితులంతా ఐక్యతతో ముందుకు సాగాలని దళిత జాతి విద్య, వైద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఎస్సీలంతా అన్నదమ్ముల్లా కలసి ఉన్నాం. భవిష్యత్తులో కూడా కలిసే ఉంటాం. మాదిగలకు రాజ్యాంగ ఫలాలు అందాలని, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనకు దిశగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి ఉదయాన్నే పెన్షన్లు తమకు ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం ఏర్పేడు మండలం ఆమందూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి సచివాలయ సిబ్బంది పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఆమందూరు గ్రామ పంచాయితీ పరిధిలోని సుబ్బరామయ్య (82), నల్లయ్య, ఎం. కొండయ్య, కేశవులు వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి రూ.4000 పింఛన్లను అందచేశారు. అలాగే ఎ.కుప్పయ్య (65), మునెమ్మ.కే విభిన్న ప్రతిభవంతులకు దివ్యాంగుల పెన్షన్ రూ.6000 పింఛన్లను అందచేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో శత శాతం పెన్షన్ల పంపిణీ నేడు పూర్తి చేయాలని, పర్యవేక్షించాలని ఎంపిడిఓ కు సూచించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు వారి జీవనానికి ఆసరాగా ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. అంతకు మునుపు ఉదయం జిల్లా కలెక్టర్ తిరుపతి నగరంలోని ఎంఆర్ పల్లి సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గిడ్డయ్య, సర్పంచ్ బాల గుర్నాథ్, ఈఓ ఆర్డి రమణ ప్రసాద్, సచివాయ సిబ్బంది తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**-మాజీ ఎమ్మెల్యే కమలమ్మ**

బద్వేలు, సూర్య వాస్తవం:ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ పై ఎమ్మార్పీఎస్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ కమలమ్మ పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్లు ఏ . బీ.సి డి లుగా వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేసిన అనేక ఉద్యమాలకు గాను నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూర్ నేతృతంలో ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నత న్యాయాధిపతుల దీర్ఘకాలం వాదోప వాదాలతో 20 సంవత్సరాల పాటు దేశ ఉన్నత న్యాయస్థానం పెండింగ్లో ఉన్న తీర్పును నేడు మాదిగల ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో అన్యాయం జరుగుతుందని భావించిన సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాలకు ఎస్సీ, ఎస్టీ లను వర్గీకరించి న్యాయం చేయాలన్న తీర్పును స్వాగతిస్తున్నామన్నరు.

# తల్లిపాలు బిడ్డకు అమృతాహారం

**-తల్లిపాల వారోత్సవాలు ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

కడప బ్యూరో సూర్యవాస్తవం: తల్లిపాలు బిడ్డకు అమృతాహారం.. ప్రపంచంలో నేటి వరకు తల్లి పాలకు ప్రత్యామ్నాయం ఏదీ లేదని.. శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో తల్లిపాలు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. కడప జిజిహెచ్, రిమ్స్ లోని నవజాత శిశు విభాగంలో గురువారం జరిగిన తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తల్లిపాల ఆవశ్యకత గురించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తొలి ఆహారం తల్లి పాలు తొలి టీకా కూడా అమ్మపాలే..! నూటికి నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశు వు ఆరోగ్యంగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. భవిష్యత్తులో మంచి సామాజిక వనరుగా మన పిల్లలు తీర్చిదిద్దాలంటే.. ఆరోగ్యకరమైన, బలవర్ధక ఆహార విలువలున్న తల్లిపాలను ప్రతితల్లి పుట్టిన పిల్లలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తల్లులకు వివరించారు. శిశు మరణాల నియంత్రణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ విస్తృత ప్రచారం చేపట్టిందని.. అందులో భాగంగా ఏటా ఆగస్టు మొదటి వారాన్ని ప్రపంచ తల్లిపాల వారోత్సవంగా 1992లో ఐక్యరాజ్య సమితి నిర్దేశించింది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లీబిడ్డ మధ్య అను బంధం పెనవేసుకుంటోంది. అంటూ ఈ వరోత్సవాల్లో తల్లిపాలు విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయనున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా దిల్షాద్ అనే బాలింత మాట్లాడుతూ తల్లిపాలను మించిన తొలి పోషకాహారం ప్రపంచంలో ఏదీ లేదని మొట్టమొదటిగా బిడ్డకు తల్లిపాలు పట్టడంలో తల్లి అనిభావించే అనుభూతి అతి మధురమైనదిగా తెలిపారు. అమితమైన రోగనిరోధక శక్తిని కల్గిన తల్లిపాలను అందించే తల్లులు తమ బిడ్డల ఆరోగ్యంపై ఎంతో ధీమాను కలిగి ఉంటారని ప్రతో ఒక్కరు తమ బిడ్డలకు తల్లిపాలను ఖచ్చితంగా అందించాలని ఆమె తెలిపారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలపై ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన తల్లులకు జిల్లా కలెక్టర్ బ్రెడ్లు, పండల్ రసం, బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటపతి, అర్జీ ఎపివివిపి శ్రీనివాసులు, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, డిఎహెచ్ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.సురేశ్వర్ రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా. సురేఖ, నర్సింగ్ సూపరింటెండెంట్ మధురీ లత, పీడియాట్రిషియన్ డా. వంశీ, వైద్యవిద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న సయ్యద్ మెహతాజ్ బేగం



రైల్వే కోడూరు సూర్య వాస్తవం: రైల్వే కోడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతా బేగం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి , శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ లు ఆదేశానుసారం ఆగస్టు 1 న ఉదయం 5 నుంచి సచివాలయం సిబ్బంది , బూత్ లెవెల్ ఇంచార్జిలతో కలిసి బూత్ నెంబర్ 84, వినాయక నగర్ జగడం పల్లి బాలాజీ నగర్ లో లబ్ధిదారులకు పెన్షన్ ల పంపిణి చేశామని ఆమె తెలియజేశారు. ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంచుతుంటే ప్రతి ఒక్క లబ్ధిదారుడు బాబు పాలన మీద హర్షం వ్యక్తం చేశారు అని, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో రావణకాష్టం అనుభవించామని ఇప్పుడు చంద్రన్న పాలనలో రామరాజ్యం చూస్తున్నామని అని అన్నారని ఆమె తెలియజేశారు, గత రెండు నెలల నుంచి సమాజంలో రౌడీయిజం కానీ గంజాయి హత్యలు ఇవి ఏవి వినపడటం లేదు అని వారు పేర్కొన్నారు. వైసిపి పార్టీ కావాలని కంకణం కట్టుకొని, తెలుగుదేశం పార్టీ మీద బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని వాళ్ళ పేటియం బ్యాచ్ ద్వారా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని సయ్యద్ మెహతాజ్ బేగం వారిపై ధ్వజమెత్తారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం సూర్య వాస్తవం: గురువారం ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుబాటి ముందుగా అర్బన్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం అరవింద్ నగర్ లోని 30, ఆదర్శ్ నగర్ లోని 32వ డివిజన్లో పింఛన్లు పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పలు కాలనీలకు వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పింఛను కోసం ఎదురుచూసే పరిస్థితి ఉందని ఉదయం 6 గంటలకే మా పెద్ద కొడుకు పింఛన్ ఇస్తున్నారని లబ్ధిదారులు అంటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన మొదటి ఐదు హామీలు నెరవేర్చిందనీ మిగిలిన హామీలన్నీ కూడా నెరవేరుస్తాం అన్నారు.

# విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకోవాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): విద్యార్థులు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శివప్రసాద్ రెడ్డి సూచించారు. గురువారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో స్కూల్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, అప్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ లో చదువుతున్న ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేసుకొని దృష్టి లోపము ఉంటే సరి అయిన కళ్ల అద్దాలు వాడి నట్లు అయితే కంటి చూపు కోల్పో కుండా ఉండడమే కాకుండా మంచి చదువులు కూడా చదువ వచ్చు అని తెలిపారు. దృష్టి లోపము ఉన్నవారిని జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా ఉచిత అద్దాలతో పాటు అవసరం అయిన వారికి మందులు, ఉచిత శస్త్ర చికిత్సలు కూడా చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, స్కూల్ ఉపాధ్యాయులు, ఆశ లు పాల్గొన్నారు.

# పేదలకు అపన్న హస్తం పెన్షన్ విధానం : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు సూర్య వాస్తవం: రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ప్రతినెల మొదటి రోజున వృద్ధులకు వికలాంగులకు అందజేస్తున్న పెన్షన్ విధానం అత్యంత గొప్ప విషయమని రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అన్నారు. గురువారం రైల్వే కోడూరు మండలంలో కొన్ని గ్రామీణ ప్రాంతాలలో పెన్షన్ ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటి తారీఖున అర్హులైన వారికి పెన్షన్ అందజేయడం గొప్ప కార్యక్రమమని ఆయన అన్నారు. కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఒకటో తేదీన పెన్షన్ అందజేయడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. వృద్ధులకు వికలాంగులకు మొదటి తేదీన అందజేస్తున్న పెన్షన్తో వృద్ధుల ముఖాలలో ఆనందం వెల్లు వీరుస్తున్నదని కొన్ని ఆర్థిక లోటుపాట్లు ఉన్న కుటుంబ యజమానులు ఈ పెన్షన్తో వారి జీవితాలు ఆనందదాయకంగా సాగుతుందని అన్నారు. దేశ చరిత్రలో 4వేల రూపాయలు పెన్షన్ కేటాయించడం ఉమ్మడి ప్రభుత్వానికి సాధ్యమైందని అన్నారు. బడుగు బలహీనవర్గాలు దళితులకు కుల మతాలకు అతీతంగా పెన్షన్ విధానాన్ని ఏర్పాటు చేయడం ఆంధ్ర ప్రదేశ్ లో చిరునవ్వుల సంతోష పెన్షన్ విధానం అమలు పట్ల ఎంతోమందికి సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత గ్రామాలకు చెందిన పెద్దలు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.



# రెక్టార్ పోస్టును భర్తీ చేయండి



**తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి**

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నటువంటి రెక్టార్ పోస్టులు భర్తీ చేయాలని వర్సిటీ ఇన్చార్జి విసి ఆచార్య అప్పారావుకు టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి మైలారి అశోక్ గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో శ్రీకాంత్ రెడ్డి రెక్టార్ గా పనిచేసి పదవి విరమణ పొందిన తర్వాత దాదాపుగా 2 సంవత్సరాలు పైగా ఆ పోస్టులో ఎవరిని నియమించకపోవడ బాధాకరమన్నారు. తద్వారా వర్సిటీలో అకాడమిక్ క్యాలెండర్ ను ప్రారంభించేందుకు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం జరుగుతుందనిఅన్నారు. ఖాళీగా ఉన్న రెక్టార్ పరిధిలో ఎస్సీ వర్గానికి చెందిన ఆచార్యులు నియమించాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన పేదలందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**-గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతినెల 1వ తేదీన 100% పెన్షన్ల పంపిణీ**

**-పేదవారి ఆకలి తీర్చడానికి త్వరలో అన్న క్యాంటీన్లు ప్రారంభం**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి సూర్య వాస్తవం: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు మంజూరు చేసి పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేయడం జరుగుతోందని రాష్ట్ర రవాణ, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రాయచోటి పట్టణంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నడు లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులందరికీ ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి ముంగిటకు వెళ్లి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. రాభోయే రోజులలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సంక్షేమ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 40 వేల మందికి పెన్షన్ లు ఇవ్వడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వచ్చేనెల వారికి కూడా పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.పేదవారి ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలో అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతుందన్నారు.గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని మళ్లీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించి కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు.గతంలో ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఇవే కాక ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చేందుకు ముఖ్యమంత్రివర్యులు ముందుకు వెళ్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఒకటవ వార్డు,మాసాపేట, అబ్బవరం, బాదం చెట్టువీధి, 4వ వార్డు కొత్తపల్లి, పాత రాయచోటి, మసీద్ వార్డు, కే. రామాపురం, ఎస్ ఎన్ కాలనీ, సంబేపల్లి గ్రామంలోని నామాలగుట్ట హరిజనవాడ నందు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డీవో రంగస్వామి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో తూము గేటుకు మరమ్మతులు



చెన్నూరు సూర్య వాస్తవం: ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట నుంచి కడప మెయిన్ కేసీ కెనాల్ కు సంబంధించి శివాలపల్లి గ్రామ సమీపంలో బుద్దాయపల్లి కేసీ కెనాల్ ఉప కాలువకు సాగునీరు అందించే తూము గేటు తోపాటు గేటు ఇరువైపుల దిమ్మెలు దెబ్బతినడం జరిగింది, ఈ విషయాన్ని బుద్దాయపల్లి చెన్నూరు గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే స్పందించి కేసీ కెనాల్ డిఈ, ఏఈతో మాట్లాడడం జరిగింది, బుద్దాయపల్లి కేసీ ఉపకాలవ కింద 500 ఎకరాలకు పైగా రైతులు వరిసాగు చేయనున్నారు,ఉప కాలువ దెబ్బతిన్నందంతో నీరంతా వృధాగా పోతుండడంతో ఉద్దేశంతో రైతులు కాలవ గేట బిగించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి కేసీ కెనాల్ అధికారులకు మరమ్మతులు చేయాలని సూచించడంతో రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ రెండు మూడు రోజులలో పూర్తి చేసి బుద్దాయపల్లి కేసీ ఉపకాలవ ద్వారా నీటిని వదలడం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలపడం జరిగింది.

# ప్రజల ఆశీర్వాదంతో అనారోగ్యం నుంచి బయటపడ్డా : జేసి ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి సూర్య వాస్తవం : తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే. అనారోగ్యం నుంచి కోలుకున్న ఆయన ఆసుపత్రి నుంచి ఇవాళ డిశ్చార్జయి ఇంటికి వచ్చారు.ఈ సందర్భంగా అనంతపురంలోని తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, దేవుని దయవల్ల అనారోగ్యం నుంచి బయటపడ్డానని అన్నారు. ఎందుకంటే ఇటీవల పరిస్థితి చాలా సీరియస్ అయిందని చెప్పారు.తనను చూసేందుకు అభిమానులు, కార్యకర్తలు ఎవరూ ఇక్కడకు రావద్దని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నందున ఎవరితోనూ కలిసి మాట్లాడేందుకు కుదరదని స్పష్టం చేశారు. తన పట్ల మీ ప్రేమ ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా : రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా



కుప్పం, సూర్య వాస్తవం :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గురువారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ అందుకున్న పేదలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తమ సొంత బిడ్డలా భావిస్తున్నారని 7000 రూపాయలు పెన్షన్ తీసుకున్న అవ్వ , తాతలు ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడికి దీవెనలు ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా అన్నారు.రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే అని ఆయన కొనియాడారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 7000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పంపిణీతో చంద్రబాబు నాయుడుకి దీవెనలు ఇస్తూ రాష్ట్ర ప్రజలు పండగ చేసుకుంటున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. గురువారం కుప్పం మున్సిపాలిటీలోని 17,9,10,11 వ వార్డులలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గని ఆధ్వర్యంలో గాజుల ఖాదర్ బాషా తన ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, సర్దార్ బాషా, అన్సర్ బాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గని, ముజీబ్, ఉస్మాన్, అంజద్,ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్కాలర్షిప్లకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి సూర్య వాస్తవం: జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్, జేఈఈ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు స్కాలర్షిప్పులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాష్ ప్రతినిధులు తెలిపారు. గురువారం ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ కె ఎస్ ఆర్ ఎస్ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రీజనల్ సేల్స్ హెడ్ నిశాంత్ మిశ్రా, బ్రాంచ్ హెడ్ మోడెం నరసింహులు జాతీయస్థాయి స్కాలర్షిప్ లకు సంబంధించిన అంతే 2024 పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. నీట్, జేఈఈలలో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు తర్ఫీదును ఇచ్చే శిక్షణా కార్యక్రమానికి సుమారు రెండున్నర కోట్ల రూపాయల విలువైన స్కాలర్షిప్ లు పొందేందుకు 8 నుంచి 12 తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నట్టు ప్రకటించారు.ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ జాతీయ స్కాలర్షిప్ పరీక్ష, అంతే అక్టోబర్ 19 వరకూ ఆన్లైన్, ఆఫ్లైన్లో ద్వారా జరుగుతాయి అన్నారు. 100% స్కాలర్షిప్ల అందుబాటులో ఉన్నాయని, 7 తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మంది విద్యార్థులకు ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తామన్నారు. కెన్నెడీ స్పేస్ సెంటర్, ఫ్లోరిడా, యుఎస్ఏ కు 5-రోజుల మొత్తం ఖర్చుతో కూడిన పర్యటనను ఐదుగురు విద్యార్థులు ఎంపిక అవుతారని తెలిపారు. గత సంవత్సరం, 11.8 లక్షల కంటే ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాసి రికార్డు సృష్టించారు. చాలా మంది టాపర్లు (నీట్ యుజి, జేఈఈ మెయిన్ మరియు అడ్వాన్స్డ్) అంతే తో తమ ప్రయాణాన్ని ప్రారంభించాలన్నారు.




# విష్ణు నివాసం వద్ద షాపులు తొలగించాలి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి: తిరుపతి విష్ణు నివాసం వద్ద గత ప్రభుత్వ హాయంలో షాపులు ఏర్పాటు చేసి మా జీవనాధారమైన ఆటోలను పార్కింగ్ చేసుకోవడానికి వీలులేకుండా చేశారని, వాటిని తొలగించి భవిష్యత్తులో ఎవరు షాపులు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్ నారపురెడ్డి మౌర్యకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆటో యూనియన్ లీడర్ రాజేష్ యాదవ్, యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి విష్ణు నివాసం మెయిన్ గేటుకు ఎదురుగ ఉన్న ఆటో స్టాండ్లో గత వైసీపీ ప్రభుత్వం అక్రమంగా మూడు షాపులు పెట్టి మా ఆటో డ్రైవర్ల కడుపుకొట్టారన్నారు. 5 సంవత్సరాల నుండి చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నామన్నారు. ఆటో స్టాండ్ ప్రాంతంలో ఎటువంటి షాపులు లేకుండా మా ఆటో స్టాండ్ స్థలం మాకే కేటాయించి భవిష్యత్లో ఎవరు అక్కడ షాపులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు ప్రతి కేంద్రంలోనూ నిర్వహించాలి

**-ఐసిడిఎస్ సిడిపిఓ ఆకస్మిక తనిఖీ**



గోరంట్ల, సూర్య వాస్తవం: ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలని సోమందేపల్లి ఐసిడిఎస్ పిడి అనురాధ సూచించారు,సోమందేపల్లి ప్రాజెక్ట్ పరిధి లోని గోరంట్ల మండలం లోని బుగానిపల్లి, మల్లాపల్లి, కళిగేరి గోరంట్ల 7, మార్కెట్ వీధి అంగన్వాడీ కేంద్రాలను సోమందేపల్లి సి డి పి వో అనురాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వలు , రిజిష్టర్లు పిల్లలు హాజరును పరిశీలించారు.సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రీస్కూల్ సజావుగా నిర్వహించాలని సూచించారు, ప్రపంచ తల్లిపాల దినోత్సవం సందర్భంగా లబ్దిదారులతో మీటింగ్ ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ తల్లిపాల వారోత్సవాలు జరపాలని పిలుపునిచ్చారు.సిడిపివో అనురాధమ్మతో పాటు గోరంట్ల సూపర్వైజర్ రజిత వున్నారు.

# కేసీ కెనాల్కు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



చెన్నూరు సూర్య వాస్తవం:శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువ కావడం అదేవిధంగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా విడుదల చేయడంతో వల్లూరు మండలం పెన్నా నది పై నిర్మించిన ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద గురువారం ఉదయం కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చెన్నూరు కేసీ కెనాల్ కాలువకు గేటు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు, ముందుగా కేసీ కెనాల్ డిఇ.బ్రహ్మారెడ్డి. ఏఈ. జమాల్ వల్లి, ఎమ్మెల్యే పి.కృష్ణ చైతన్య రెడ్డి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేశారు, అలాగే ఎమ్మెల్యే ఆనకట్ట పరిసర ప్రాంతాలను అక్కడ ఉన్న గేట్లను పరిశీలించి కేసీ కెనాల్ అధికారులతో కెనాల్ నీటి విషయంపై మాట్లాడడం జరిగింది, చెన్నూరు మండలంలో కేసీ కెనాల్ కింద రైతులు 8 వేల ఎకరాలు వరి పంట సాగు చేయడం జరుగుతుందన్నారు, అదేవిధంగా కడప మండల పరిధిలో 5000 ఎకరాలు వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు,ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవడం శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం పెరిగి డ్యాము ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు,కెసికెనాల్ డి ఇ.బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ పెన్నా నది లో7వేలు క్యూసెక్కులు నీటి ప్రభ ఉందని కడప చెన్నూరు కేసీకాలవలకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ఏఈ. జమాలవల్లి, చెన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి చెన్నూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొట్టి పాటీ రానా ప్రతాపరెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందిరెడ్డి శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి తెలుగు యువత కార్యనిర్వాహక జిల్లా కార్యదర్శి. ఆవుల పవన్ కుమార్ రెడ్డి, ఆకుల చలపతి, ఆవుల బసిరెడ్డి, మణికంఠ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ నూతన ప్రిన్సిపల్ గా జింకా అశోక్ కుమార్



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ నూతన ప్రిన్సిపల్ గా జింకా అశోక్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్ హెచ్.ఓ.డి గా పనిచేస్తున్న జింకా అశోక్ కుమార్ నూతన ప్రిన్సిపల్ గా గురువారం పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్.ఏ.సి) చేపట్టారు. గతంలో ప్రిన్సిపల్ గా ఉన్న జగదీశ్వరుడు పదవీ విరమణ పొందడంతో ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య డైరెక్టర్ గుమ్మల గణేష్ కుమార్ ఆదేశాలతో ఆయన స్థానంలో అశోక్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ కి మాత్రం ఎన్.బి.ఏ గుర్తింపు వచ్చిందని అలాగే సి.ఎం.ఈ, ఈ.సి.ఈ బ్రాంచీలకు కూడా ఎన్.బి.ఏ గుర్తింపు కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ నూతన భవనాల నిర్మాణం చేపడతానని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల హెచ్.ఓ.డి లు, బోధన, బోధనేతర సిబ్బంది సహాయ సహకారాలు కోరారు.

# గండి ఆలయ ఏసీపై కలెక్టర్ కు ఫిర్యాదు



**కడప బ్యూరో సూర్యవాస్తవం:**గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సుబ్బయ్యపై, ఆలయ ఛైర్మన్ కావలి కృష్ణతేజ జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కు ఫిర్యాదు చేశారు. శ్రావణమాస ఉత్సవాలలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల విషయంలో ప్రొటోకాల్ ను ఉల్లంఘించారని ఆరోపించారు. గోడ పత్రాలు, ప్రచార పత్రాల్లో ఛైర్మన్, పాలకమండలి సభ్యుల వివరాలు లేకుండా అసిస్టెంట్ కమిషనర్ నిర్వహణ పేరుతో అవమానపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ..!

దువ్వూరు, సూర్య వాస్తవం : మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు దగ్గర ఉండి అధికారులతో అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనలతో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించారు.గడిపాడు పంచాయతీలో టిడిపిమండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి ప్రొద్దుటూరు ఆస్పత్రిలో ఉన్నవీరారెడ్డి కి కూడా పింఛను అందజేశారు. టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి బోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఆయా గ్రామాల నాయకులు అధికారులతో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఎంపీడీవో సుగుణ శ్రీ పిఓపిఆర్డి శివప్రసాద్ గ్రామాలకు వెళ్లి పెన్షన్ పంపిణీ తనిఖీ చేశారు మండలంలో 98 శాతం ఇంజన్లు పూర్తి అయినట్లు ఎంపీడీవో తెలిపారు .7250 మందికి పింఛన్లు పంపిణీ చేశామని, మిగిలిన వారికి నేడు పంపిణీ చేస్తామని తెలిపారు.



# అధికారం కోసం ప్రజలకు ఆశ చూపారు

**-పేదవర్గాలు గుర్తింపు కోసమే జగన్ తాపత్రయం**

**-ప్రచారాల్లో చంద్రబాబును మించిన వారు లేరు**

**-విలేకరుల సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి**



తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు పథకాలను ఆశ చూపి అధికారం చేజికిచ్చుకొని మోసం చేయడానికి చూస్తున్నారని మాజీ ఉపముఖ్య మంత్రి కలతూరు నారాయణ స్వామి ఆరోపించారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఎక్కువ ఇస్తామంటూ సూపర్ సిక్స్ పథకాలని ఆశ చూపి నేడు అనుభవం కలిగిన వ్యక్తిగా చెప్పుకునే చంద్రబాబు నాయుడు భయమేస్తోందని అసెంబ్లీ సాక్షిగా అనడం మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారనడానికి నిదర్శనమన్నారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నవ్యక్తిగా చెప్పబడే చంద్రబాబు నాయుడు అధికారం కోసం ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను ఆశ చూపి నేడు జగన్ పాలనను బూచిగా చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రచారాలు చేయడంలో చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను ఎవరు మించి పోలేర న్నారు. మేము ప్రజలకు చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోలేక అధికారం కోల్పోవాల్సి వచ్చిందన్నారు. పేద వర్గాల అభ్యున్నతి కోసం విద్యా వ్యవస్థలో, ఆరోగ్య వ్యవస్థలో జగన్మోహన్ రెడ్డి చేసిన సంస్కరణలను మార్పు చేయొద్దని సీఎం చంద్రబాబు నాయుడుకు నారాయణస్వామి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వారికి మాజీ సిఎం జగన్ పంపిన చెక్కులను పంపిని చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన టీటీడీ మాదిగ ఉద్యోగులు



తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ సమక్షంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై తిరుపతి టీటీడీ మాదిగ ఉద్యోగులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు వర్గీకరణ సాధించడంలో మూడు దశాబ్దాలు పాటు అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ ఫోటోకి టీటీడీ ఎడి బిల్డింగ్ ముందు పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం తిరుపతి జిల్లా మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు తాటిపర్తి దాసు మీడియాతో మాట్లాడుతూ 1994 జూలై 7వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధనకై ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.అప్పటినుంచి దశల వారిగా ఉద్యమాలు చేస్తున్నా ఆయా ప్రభుత్వాలు వర్గీకరణ పై కుంటి సాకులు చెబుతూ దాటవేస్తూ వచ్చాయని ఆవేదన చెందారు. అయినప్పటికీ పట్టు వదలన్ని మందకృష్ణ మాదిగ అలుపెరగని ఉద్యమాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించకపోయినా ఉద్యమాలను అనగదొక్కే ప్రయత్నం చేసిన, ఏమాత్రం వెనకడుగు వేయలేదన్నారు. కృష్ణ మాదిగ తనతో కలిసి వచ్చే మాదిగ సోదరులతో కలిసి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో గత ఎన్నికల ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మందకృష్ణ మాదిగ కలవడం, ఎస్సీ వర్గీకరణ పై మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించడం జరిగిందని,అదే సమయంలో తాము అధికారంలోకి వస్తే మొదటగా ఎస్సీ వర్గీకరణ పై సానుకూల నిర్ణయం తీసుకుంటామని నరేంద్ర మోడీ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే బీసీల వర్గీకరణ తరహా లోనే ఎస్సీ వర్గీకరణ కూడా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు.ఇది ఎస్సీ వర్గీకరణ పై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా తర్వాత వచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుఅని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు తాటిపర్తి దాసు వర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ పోరాటం వృధా కాలేదని ఇది యావత్తు మాదిగల జాతికి గర్వకారణంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషల్ పార్టీ అధ్యక్షులు వై విశ్వనాథం,టీటీడీ ఎంఈఎఫ్ అధ్యక్షుడు కంటేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు మిరియాల సుబ్బరాజు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వేలూరు రాజేంద్ర, ఎంఎస్పి జిల్లా నాయకులు గోపి, అలాగే ఎస్వీ యూనివర్సిటీ ఎంఈఎఫ్ నాయకులు ప్రొఫెసర్ మధుగారు సంగీతం సుబ్రమణ్యం, స్విమ్స్ ఎంఈఎఫ్ శివయ్య,జిల్లా ఎంఈఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనంజయ, లోక చంద్ర, మునిరత్నం, నాగరాజు, రమణ, అశోక్, అదేవిధంగా లక్ష్మయ్య, వెంకటేష్, రాష్ట్ర ఎంఈఎఫ్ నాయకులు బొక్క గంగయ్య పాల్గొన్నారు.

# చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టం



రైల్వే కోడూరు సూర్య వాస్తవం: తల్లిపాలతో అత్యంత శ్రేష్టం అని చిన్నారులకు తల్లిపాలు అమృతమని రాజంపేట సబ్ కలెక్టర్ వైకోం నిధియా దేవి అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరం సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలను ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని వారు సూచించారు. మండలంలో ఏడు రోజులు పూర్తిస్థాయిలో అన్ని అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాలని అదేవిధంగా ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆయా కేంద్రాల నందు అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా బుధవారం అంగన్వాడి వర్కర్లుకు , ఆశా వర్కర్లకు తల్లిపాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఆయేషా ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సూపర్వైజర్లు యశోద సుబ్బలక్ష్మి అనసూయ మణిమ్మ నిర్మల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాటేసిన పాము.. మహిళ పరిస్థితి విషమం



మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :పొలం పనులు చేస్తున్న మహిళా రైతును విష సర్పం కాటేయడంతో పరిస్థితి ఆమె పరిస్థితి విషమించింది. వివరాలు.. పిటిఎం మండలం, మల్లెలకు చెందిన మహిళా రైతు ప్రసాద్ భార్య సావిత్రమ్మ(45) ఊరికి సమీపంలో ఉన్న వ్యవసాయ బావి వద్ద మొక్కజొన్న పంటలో కలుపు తీసేందుకు గురువారం వెళ్ళింది. సాయంత్రం జొన్న పంటలో కలుపు తీస్తుండగా పాము కాలిపై కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో బాధితురాలిని కుటుంబీకులు బి. కొత్తకోట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వచ్చారు. వైద్యం చేయించి అక్కడి నుంచి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు చికిత్స అందించి, పరిస్థితి విషమించడంతో మెరుగైనా వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. వెంటనే రుయాకు తరలించారు.

# అలరించిన జానపద గీతాలాపన

ఐరాల సూర్య వాస్తవం:ఐరాల మండలం శ్రీ వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి దేవస్థానం ఆస్థాన మండపంలో గురువారం మొదటి రోజు ఉదయం 10:30 నుండి సాయంత్రం 3 గంటల వరకు సంస్థ అధ్యక్షులు రంగాన్ని సహదేవ నాయుడు ఆధ్వర్యంలో జానపద గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు మాట్లాడుతూ,మరుగున పడుతున్నటువంటి మనజానపద సంస్కృతి సాంప్రదాయ,భక్తి భజన పాటలను నేటి సమాజానికి అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ మాసోత్సవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గాయనీ గాయకులువెంకట శేషయ్య ఆనంద నాయుడు, మనోహర్ ,పూసల నరసింహులు, జీను రాజశేఖర్, వెంకటేష్, డాక్టర్ రవికుమార్ అనంత కుమార్, రాధ, త్యాగరాజు, జయరాం గౌడ్, గోవిందరాజు, పాడి రమేష్ బాబు,అన్నయ్య చిరంజీవులు చిన్నారులు పుష్పిత ధనుశ్రీ ,వర్షిత ,శరణ్యతదితరులు పాల్గొని జానపద గీతాలతో అందరిని అలరింపజేసిరి గాయకులను శాలువలు, ప్రశంసాపత్రాలతో సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.



# ఎమ్మెల్యేను కలిసిన ఎక్సిక్యూటివ్ ఇంజనీరు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ప్రొద్దుటూరు విద్యుత్ కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఎక్సిక్యూటివ్ ఇంజనీరు కెవివి రమణారెడ్డి గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు అందుబాటులో వుండాలని ఎమ్మెల్యే ఇఇ కి సూచించారు.

# బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ

సిద్దవటం సూర్యవాస్తవం :సిద్ధవటం మండలంలోని డేగనవారి పల్లె, మంగనవాండ్ల పల్లెలో గురువారం వరి నాటు రైతులకు బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు పలు సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా చోట్ల వరినాట్లు చనిపోవడం జరుగుతుందన్నారు. రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడటం వలన చౌడు భూములుగా మారుతున్నాయన్నారు. పొలంలో ఉన్న పాత నీరు తీసివేసి పొలాలను ఆరబెట్టాలని తెలియజేశారు. జింకు లోప నివారణకు ఎకరాకు జింకు సల్ఫేట్ 20 కేజీలు వాడాలని పొటాష్ ఎరువులు కూడా ఎకరాకు తప్పనిసరిగా 20- 30 కిలోలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సహాయకులు ఆకుల వంశీ, ఫణీంద్ర రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఈఈని కలిసిన ఓసి అసోసియేషన్

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ : విద్యుత్ శాఖ మదనపల్లె డివిజన్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన ఈఈ గంగాధరం ను గురువారం మదనపల్లె ఓసి అసోసియేషన్ సంఘం సభ్యులు కలిసి పుష్ప గుచ్చాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ డివిజన్ లోని విద్యుత్ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకొస్తామని వాటిని పరిష్కరించాలని కోరారు. కార్యదర్శి శేషాద్రి నాగరాజు, రఘు, శ్రీనివాసులు, శ్రీపతి, శాస్త్రి, హరి నాథ్ రెడ్డి, శివమూర్తి, రవీంద్రనాథ్ రాజు, ఎర్రంరెడ్డి, రెడ్డి భాస్కర్, మురళీధర్, సాయి ప్రతాప్ లు పాల్గొన్నారు.